కాటా ఇంటికి దీపదాస్ మున్షి, జగ్గారెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

తెలంగాణ రాష్ట్ర ఏఐసీసీ ఇన్చార్జి దీపాదాస్ మున్షి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిలు పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్‌గౌడ్ నివాసానికి మంగళవారం విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రచారం ఉధృతం చేయాలని సూచించారు. కాగా దీపదాస్ మున్షితో పాటు జగ్గారెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ఘనంగా సన్మానించారు. మున్సిపాల్టీలో పరిధిలో చేపడుతున్న ఇంటింటి ప్రచారాన్ని వారికి వివరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి,ఐఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు పుల్లగూర్ల లక్ష్మా రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, పాండు, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో కాంగ్రెస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని మేడికుంద, పాలడుగు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు మంత్రి దామోదర సమక్షంలో మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. సంగారెడ్డిలోని మంత్రి నివాసంలో వారు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వారు పార్టీలో చేరడానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు రమేష్ జోషి, గ్రామానికి చెందిన రిటైర్మెంట్ టీచర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కచ్చుర్ రావును మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపు కోసం అందరూ కృషి చేయాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రేగోడ్ మండల మాజీ జెడ్పీటీసీ రామిరెడ్డి, వట్‌పల్లి మాజీ సర్పంచ్ సంగారెడ్డి, సంగమేశ్వర్, పెద్దన్న, పాలడుగు, మేడికుంద గ్రామాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

టైర్ పంచరై... డివైడర్‌కు ఢీ

ఒకరు మృతి.. మరో ఇద్దరి పరిస్థితి విషమం

నవతెలంగాణ-జోగిపేట

ఆరోగ్యం బాగోలేక ఆసుపత్రికి వెళుతున్న ఓ వాహనం టైర్ పగిలి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా.. మరో ఐదుగురికి గాయాలయ్యాయి. అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నది. ఈ ఘటన మంగళవారం ఉదయం అందోల్ మండలం సంగుపేట ప్రధాన రహదారి పక్కన జరిగింది. ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దశంకరంపేట మండలానికి చెందిన సంగయ్య గౌడ్ (60) తన భార్య అంజమ్మకు ఆరోగ్యం బాలేకపోవడంతో సంగారెడ్డిలోని ఆసుపత్రికి తీసుకెళున్నాడు. వారికి కొడుకు, కూతుర్లతో కలిసి ఓమ్ని వ్యానులో వారు సంగారెడ్డికి బయలుదేరారు. మార్గమధ్యంలో టైర్ పంచర్ కావడంతో ఆ వ్యాను డివైడర్‌ను ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సంగయ్య గౌడ్ మృతి చెందగా.. అతని భార్య అంజమ్మ కొడుకు అరుణ్ తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమించడంతో హైదరాబాద్లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించారు. మిగిలిన ఇద్దరు కూతుళ్లకు కాళ్లు విరుగ్గా.. మరో వ్యక్తికి గాయాలయ్యాయి. వారికి సంగారెడ్డి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మంగంపేటలో బీఆర్ఎస్ ప్రచారం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని మంగంపేటలో మెదక్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్‌రామ్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖ అభివృద్ధిని సాధించిందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ మరింతగా అభివృద్ధి సాధించాలంటే.. కేసీఆర్ సాంథ్యంలోని బీఆర్ఎస్ శ్రేణులను అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ కుంచాల ప్రభాకర్, నాయకులు మమతా పెంటేష్, నరేందర్, లక్ష్మీనారాయణ ,నాగరాజు, మాధారం గణేష్, లక్ష్మణ్, కత్తుల రవి, వెంకటరమణ, ఇంతియాజ్, మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో కాంగ్రెస్ నాయకుల ప్రచారం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని బొంతపల్లి, వీరన్నగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పాటు రానున్న రోజుల్లో చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు పుట్ట నర్సింగరావు, ఎంపీటీసీలు సురభి నాగేందర్ గౌడ్ ,గోవర్ధన్ గౌడ్, మాజీ సర్పంచ్ మండలి తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు

గుర్తుతెలియని మృతదేహం లభ్యం



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని న్యామతాబాద్ గ్రామ శివారులో ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఎస్ఐ రాము నాయుడు తెలిపిన వివరాల ప్రకారం.. మూడ్రో జుల కిందటే ఆ వ్యక్తి మృతి చెంది ఉండొచ్చని అనుమానం వ్యక్తం చేశారు. అతడి వయస్సు 30 - 35 ఏండ్లు ఉండొచ్చని అంచనా వేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు. అయితే అతడి గురించి వివరాలు తెలిస్తే.. హద్నూర్ ఎస్సై 8712656769, సీఐ 8712656732 ఫోన్ నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.

పిడుగుపాటుకు రైతు మృతి



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండలం ఎర్రారం గ్రామానికి చెందిన రైతు బోయిని పాపయ్య (55) మంగళవారం సాయంత్రం పిడుగు పాటుకు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈదురుగాలులతో కూడిన వర్షం కురుస్తున్న సమయంలో తన సొంత చేనులో ఉన్న పాపయ్య పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే కుప్పకూలాడు. మృతుడికి ఇద్దరు కుమారులుండగా.. ఒక కుమారుడు ఇదివరకే మృతి చెందాడు.

వెంకట్రామిరెడ్డిని గెలిపించాలి



నవతెలంగాణ-హవేలీఘనపూర్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వ హాయంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఫరీద్ పూర్ గ్రామంలో మెదక్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలిపించాలని ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి జిల్లా కలెక్టర్ గా ఎన్నో సేవలు చేశాడని, పరిపాలనలో మంచి అనుభవం ఉందని అన్నారు. తెలంగాణలో ప్రజల కష్టాలను తెలుసుకునే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని అన్నారు. మెదక్ ఎంపీగా వెంకటరామిరెడ్డి గెలిస్తే తన 100 కోట్ల ట్రస్ట్ ఏర్పాటు చేస్తాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రాజయ్య, మాజీ సర్పంచ్ బ్రహ్మం,బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పోయిన సెల్‌ఫోన్ అప్పగింత



నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

పోలీస్ స్టేషన్ పరిధిలోనీ రామోజీ పల్లి గ్రామాని కి చెందిన చిట్టబోయిన శ్రీకాంత్ మరియు చిట్టబోయిన మహేష్ ఏప్రిల్ 16న గ్రామంలో ఫోను పోయిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా అతని ఫోను ట్రేస్ చేసి పోయిన ఫోనును తిరిగి ఇచ్చినట్టు పోలీసులు తెలిపారు.. ఎవరైనా తమ ఫోన్ ని పోగొట్టుకున్నట్లయితే ఫోన్ యొక్క ఐ ఎం ఈ ఐ నెంబరు ఆధార్ కార్డు నెంబర్ తో సిఇఐఆర్ ఫోటోలు కంప్లైంట్ చేసినచో పోయిన ఫోన్ను తిరిగి పొందవచ్చని పేట ఎస్ ఐ శంకర్ తెలిపారు.

ఆగస్త్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి శిబిరం



నవతెలంగాణ-పాపన్నపేట

ఆగస్త్య ఫౌండేషన్ అద్వర్యం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగసాన్పల్లి లో ప్రధానోపాధ్యాయులు శ్రీ రాంకిషన్ మరియు ఉపాధ్యాయుల సహకారంతో వేసవి శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరం ఈ నెల 10 వరకు కొనసాగుతుంది. ఇందులో విద్యార్థులు చాలా ఉత్సహంగా పాల్గొంటున్నారు. వీటితో పాటు ఆర్ట్ మరియు క్రాఫ్ట్ కు సంబందించిన కృత్యాలు కూడా చేయించడం జరు గుతుంది, విద్యార్థులకు సైన్స్ ఆధారిత ఆటలు ఆడిపించడం జరుగుతుంది.విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఈ వేసవి శిబిరం లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు,వేసవి శిబిరాన్ని శ్రీకాంత్, వెంకటేష్ నిర్వహిస్తున్నారు.

చీకట్లను చీల్చుతూ.. వెలుగులు నింపుతూ

అందరూ ఓటేయ్యాలి

- నిర్లక్ష్యం.. ప్రజాస్వామ్యానికి చేటు
- నిర్భయంగా ఓటేయ్యాలి.. అభివృద్ధికి బాటలు వేయాలి
- మీ ఓటు.. సమాజ అభివృద్ధికి తీర్పవ్వాలి

నవతెలంగాణ-బెజ్జంకి

అభివృద్ధి ఆకాంక్షకు ఆశల రెక్కలు తొడగాలి. బడుగుల బతుకులు బాగుపడి న్యాయం జరగాలి. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అప్రజాస్వామికులకు సరైన రీతిలో ధీటుగా సమాధానం చెప్పాలి. ఈ సమయం మీదే.. మీ ఒక్క ఓటు.. రాజకీయ పార్టీల చరిత్రను తిరగరాయాలి. సమాజ అభివృద్ధికి తీర్పు అవ్వాలి. మీ శక్తేంటో రాజకీయ పార్టీలకు నిరూపించాలి.

ప్రజా సంక్షేమం కోసం సేవకుడిగా పని చేసే వ్యక్తిని ఎన్నుకునే అవకాశం ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ఓ గొప్ప వరం. ఓటు అభివృద్ధికి అవరోధం కాకూడదు. అలాగని రాజకీయ నాయకులకు ఐదేండ్లు పరమన్నామూ కాకూడదు. సామాన్య, మధ్య తరగతి ప్రజల బతుకులు బాగుపడటానికి, పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న కుటుంబాల్లో వెలుగులు నింపడానికి, సంక్షేమ పథకాలు సమానంగా చేరడానికి పల్లెల అభివృద్ధికి బాటలు పడడానికి మీరేసే ఓటే ఆయుధం. ప్రజల కోసం పనిచేసే సేవకుడిని ఎన్నుకోవాలని అధికారులు ఎన్నికలు నిర్వహిస్తుంటే ఓటును నోటుతో కొలమానం చేస్తూ ప్రజాస్వామ్యాన్ని ప్రజలు ఖూనీ చేస్తున్నారు. మీరు చేసే చిన్న పొరపాటు భావితరాల భవిష్యత్తు అంధకారంలోకి, ప్రమాదంలోకి నెడుతోంది. మీరేసేది ఒక్క ఓటే అనుకుంటే పొరపాటే. చుక్క చుక్క కలిసి సముద్రం అయినట్లు మీరు వేసే ఒక్కొక్క ఓటు ప్రజాస్వామ్య వ్యవస్థలో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టే తీర్పు అవుతోంది. మద్యం, నగదుకు ఆశపడితే స్వార్థంతో రాజకీయ నాయకులు గద్దెనెక్కాక కోట్లు దండుకుని బడానేతలవుతున్నారు. "ఇంతింతై వటుడింతై" అన్న చందంగా కోట్లకు పడగలెత్తుతున్నారు. స్వాతంత్ర్య, ప్రజాస్వామ్య దేశంలో ఓటేసే ప్రజలు అరకొర జీవనం సాగిస్తున్నారు. మీ ఓటుతో గద్దెనెక్కి మీపై పెత్తనం చెలాయించే రాజకీయ నాయకులకు మీరంటే ఎంటో? మీ శక్తేంటో? తెలియజేసేలా తగిన గుణపాఠం చెప్పే గొప్ప వజ్రాయుధమే 'ఓటు'. మీ భవిష్యత్తుకు, భావితరాలను బంగారుమయం చేసేవే ఎన్నికలు. అభివృద్ధిలో పల్లెలను ప్రగతి పథంలో నడిపించి అగ్ర భాగాన చేర్చేవే ఎన్నికలు. ఎన్నికల్లో ప్రజా సేవ కోసం పరితపించే నాయకుడిని ఎంచుకున్న విజేతగా 'ఓటరే' నిలువాలి. అందుకు సంసిద్ధమై నిర్భయంగా మీ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణకు నూతన ఒరవడిని సృష్టించాలి. మే 13న జరిగే ఎన్నికల్లో బాధ్యతగా ఓటేయాలి. మీరు మారితే సమాజం మారుతుంది. దేశం అభివృద్ధిలో అడుగుపడుతుంది.





మూడు రోజులు అకాల వర్షాలు..

రైతులు అప్రమత్తంగా ఉండాలి

అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మెదక్

వాతావరణ శాఖ సూచన మేరకు రానున్న మూడు రోజుల పాటు అకాల వర్షాలు ఉన్న నేపథ్యంలో రైతులు ధాన్యం రాసులు తడవకుండా భద్రపరచాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. అకాల వర్షాలు ఉన్నందున ధాన్యం తడవకుండా రైతులు టార్పాలియన్స్ కప్పి ఉంచాలన్నారు. పీపీసీ కేంద్రాల ఇన్‌ఛార్జ్‌లకు, రైతులకు ధాన్యం తడవకుండా చేపట్టాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఓపిఎంఎస్ చేసిన ప్రకారం రైస్ మిల్లర్ల కేటాయింపు చేసిన ప్రకారం రైస్ మిల్లులకు తూకం పూర్తి చేసిన ధాన్యపు బస్తాలను రవాణా చేయాలని ఆదేశించారు.



చిన్నఘణపూర్‌లో బీఆర్ఎస్‌కు భారీ షాక్

నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని చిన్నఘణపూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మంగళవారం ఆ గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ వడ్ల లక్ష్మీపతి, మాజీ సర్పంచ్ భారతమ్మలు నియోజకవర్గ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, జిల్లా మహిళ నాయకురాలు సుహాసిని రెడ్డి ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మండల అధ్యక్షుడు మల్లేశం గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ విధివిధానాలు నచ్చక కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలిపారు.

నకిలీ పోలీస్ రఘు అరెస్ట్..

- అధికారులు, వ్యాపారులను బెదిరించి దోపిడీ
- సీఎం రేవంత్ రెడ్డి తెలుసంటూ దౌర్జన్యం
- గతంలో రేప్ కేసు తో పాటు మరో ఎనిమిది కేసుల్లో నిందితుడు



నవతెలంగాణ-మెదక్

సీఎం రేవంత్ రెడ్డి తెలుసు, అతడి తమ్ముడితో దగ్గర సంబంధాలు ఉన్నాయంటూ వ్యాపారులు, అధికారులను బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు అడుగుతూ దోపిడీగు చేసిన నకిలీ పోలీస్ ను మెదక్ పట్టణ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. మెదక్ పట్టణ సీఎం దిలీప్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ పట్టణంలో ఇందిరపురి కాలనీకి చెందిన ఆముదం రఘు గత కొంత కాలంగా మెదక్ పరిసర ప్రాంతంలోని వివిధ రకాల వ్యాపారస్తులను, ఇసుక వ్యాపారస్తులను బెదిరింపులకు పాల్పడినట్లు తెలిపారు. పోలీసులు, స్థానిక ఎమ్మెల్యే తన వెంట ఉన్నారని లాఠీ చేతపట్టుకొని వ్యాపారస్తుల వాహనాలను వెంబడించి, వాహనాలను ఆపుతూ పోలీసు పేరు చెప్పి బెదిరించి దౌర్జన్యం చేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తెలుసు అని, సీఎం తమ్ముడితో సంబంధాలు ఉన్నాయని చెప్తూ ఇసుక దందాలు చేయవద్దని బెదిరించినట్లు తెలిపారు. జిల్లా ఉన్నతాదికారుల ఫోన్ నెంబర్స్ సేకరించి ఒక వాట్సాప్ గ్రూప్ తయారుచేసి అధికారులకు ఫోన్లు చేస్తున్నట్లు నటిస్తూ వారి పేర్లతో డబ్బులు దోపిడి చేస్తున్నట్లు తెలిపారు. తాను చెప్పినట్లు వినకపోతే వ్యాపారాలు మూయించి వేస్తాన ని భయపెట్టి అందినకాడికి దోచుకునేవాడని తెలిపారు. అదేవిధంగా పలు శాఖలకు సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాల్లోకి ప్రవేశించి అధికారుల పై ఆజమాయిషీ చలాయిస్తు డబ్బులు దోపిడి చేసేవాడని తెలిపారు. తన మాట వినని అధికారుల పై తప్పుడు ఫిర్యాదులు చేస్తూ వారిని తన దారికి అడ్డు రాకుండా చేసుకునేవాడని తెలిపారు. నిందితుడు రఘు పై గతంలో హైదరాబాద్ అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిదిలో రేప్ కేసు నమోదు అయినట్లు తెలిపారు. అలాగే మెదక్ జిల్లా హవేలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దోపిడి కేసుతో పాటు మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో 7 కేసులు ఉన్నట్లు తెలిపారు. ఆయా కేసులలో గతంలో అతడి పై న్యాయస్థానం శిక్షలు విధించినప్పటికీ ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదన్నారు. పోలీసుల పేర్లు చెబుతూ, పోలీసుగా నటిస్తూ అమాయకులను బెదిరించి, దౌర్జన్యం చేసి డబ్బులు దోపిడి చేస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. ఈమేరకు రఘును అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

అకాల వర్షం.. తడిసిన ధాన్యం





నవతెలంగాణ-పుల్కల్

ఉమ్మడి పుల్కల్ మండలంలోని చాలా గ్రామాల్లో అకాల వర్షాలకు చేతికొచ్చిన ధాన్యం నీటిపాలైంది. మంగళవారం కురిసిన అకస్మాత్తు వర్షాలకు పంట చేన్లు నేల వాలడంతో పాటు.. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడిసిముద్ద అయింది. అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి.. అష్టకష్టాలు ఎడి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువస్తే.. తూకం చేయడంలో ఆలస్యమవడంతో ధాన్యం తడిసిపోయిందని పలువురు రైతులు కన్నీటిపర్యంతమవుతున్నారు. కాబట్టి తడిసిన ధాన్యాన్ని వెంటనే తూకం చేసి తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పంట పొలాల్లో చేపట్టాల్సిన జాగ్రత్తలపై అవగాహన



నవతెలంగాణ-జహీరాబాద్

ఎండాకాలంలో పంట పొలాల్లో చేపట్టాల్సిన పనులు, మట్టి పరీక్ష, సేంద్రీయ ఎరువులు, కషాయాల తయారీ గురించి డీడీఎస్ మరియు కేవీకే ఆధ్వర్యంలో మండలంలోని ఒంటెలగడ్డతండా రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త ఈ. స్వామి (భూసారా పరీక్ష నిపుణులు) మాట్లాడుతూ.. ప్రస్తుతం పొలాల్లో పంటలు ఉండవు కాబట్టి మట్టి తీయడానికి అనుగుణంగా ఉంటుందన్నారు.పొలంలో మట్టిని సేకరించే విధానం, మట్టి పరీక్ష ప్రాముఖ్యత, భూసారా పరీక్ష కార్డుల అనుసరించి ఎరువులు వేయడం వలన కలిగే లాభాల గురించి క్షుప్తంగా వివరించారు. వి. రమేష్ (పంటల సేద్య శాస్త్రవేత్త) సేంద్రియ ఎరువులైన పంచగవ్య, ఘన జీవామృతం మరియు ద్రవ జీవామృతం రైతులకు ఎలా చేసుకోవాలని ప్రదర్శించి వాటి ఉపయోగాలను వాడే విధానం గురించి క్షుప్తంగా తెలిపారు. పంటలపై వచ్చే చీడపీడల గురించి వివరించి.. పర్యావరణంలో దొరికే ఆకులతో దశపర్ని కషాయం, బ్రహ్మాస్త్రం, పుల్లటి మజ్జిగ తయారీలపై ప్రదర్శించి వాటి ఉపయోగాలను వాడే విధానం గురించి వివరించారు. ఈ సమావేశంలో డీడీఎస్ సూపర్వైజర్లు మంజులమ్మ మహిళా రైతులు పాల్గొన్నారు.

అనిల్ కుమార్‌ను గెలిపించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

జహీరాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మండలంలోని పైడిపల్లి, అంత్వర్, రుద్రారం, తుర్కపల్లి, గంగాపూర్, రేకల్ గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 70 ఏండ్ల నుంచి కాంగ్రెస్ చేసిందేమీ లేదని.. ఇకముందు కూడా చేసేదేమీ లేదన్నారు. బీజేపీ మతన్మోద రాజకీయాలు తప్పా.. అభివృద్ధి చేయలేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు తాను ఎమ్మెల్యేగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టానన్నారు. అభివృద్ధి కావాలంటే గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, పార్టీ మండలాధ్యక్షులు పరమేష్, మాజీ అధ్యక్షులు ప్రభాకర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు నవాబ్, తాజా మాజీ సర్పంచ్ సల్మాన్ పాల్గొన్నారు.

అకాల వర్షం.. అపార నష్టం



నవతెలంగాణ-గుమ్మడిదల

అకాల వర్షానికి ఇటుక బట్టీల్లో అపార నష్టం వాటిల్లింది. ఒక్కసారిగా కురిసిన వర్షానికి పెట్టుబడి మొత్తం వృథా పోయిం దని బట్టీల యజమానులు వాపోతున్నారు. మండలంలోని అన్నారం, బొంతపల్లి పంచాయితీ పరిధిలో ఉన్న ఇటుక బట్టీల్లో లక్షలాది రూపాయల పెట్టుబడి అకాల వర్షానికి తుడిచిపెట్టుకుపోయిందని ఆయా బట్టీల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగాల్లేక జీవనోపాధి కోసం ఇటుక బట్టీల వ్యాపారం చేసుకోవడానికి లక్షలాది రూపాయలు వడ్డీకి తీసుకువచ్చి పెట్టుబడులు పెడితే.. అకాల వర్షాలు తమను ఆగం చేశాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తయారు చేసిన ఇటుక పూర్తిగా మట్టిగా మారడంతో తయారీ కోసం పెట్టిన ఖర్చు వృథా అయిపోతుందని మరియు కూలీల కష్టం పూర్తిగా వృథా అయిందని వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిన్న తరహా పరిశ్రమల శాఖ నుండి నిరుద్యోగ యువతకు చేదోడువాదోడుగా సహాయ సహకారాలను అందించాలని కోరుతున్నారు.

మతతత్వ బీజేపీని ఓడిద్దాం.. లౌకికవాదాన్ని బతికిద్దాం



నవతెలంగాణ-హవేలీఘనపూర్

మతతత్వ బిజెపి పార్టీని ఓడిద్దాం లౌకికవాదాన్ని బతికిద్దామని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యుడు కే మల్లేశం అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శమ్నా పూర్ గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి బలపరిచిన మెదక్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని ఇంటింటా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కే మల్లేశం మాట్లాడుతూ దేశంలో బిజెపిని ఓడించాలని సామాజిక న్యాయాన్ని గెలిపించాలని కోరారు. బిజెపి ప్రభుత్వానికి దేశాన్ని పాలించే దమ్ము లేకనే విమానాశ్రయం, రైల్వే సంస్థ, బిఎస్ఎన్ఎల్, పోస్టర్ సంస్థను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో 16 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కార్పొరేట్ వారికి మాఫీ చేసిందని అన్నారు. సామాన్య ప్రజలపై జీఎస్టీ పేరుతో 140 కోట్ల ప్రజలపై భారం వేస్తూ జిఎస్టి లో వచ్చిన ఆదాయం సంపదను కార్పొరేట్ సంస్థలకు ఆదాని,అంబానీలకు దోచిపెడుతున్నాడన్నారు. బిజెపి చేస్తున్న మోసాలను ప్రజలందరికీ సిపిఎం పార్టీ వివరించి మోసాలను ఎండగడతామని అన్నారు. ప్రజలు మోసాలను గమనించి బిజెపిని ఓడించాలని ఇండియా కూటమి బలపరచడం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నీలం మధు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాసుల భీమేష్, మాణిక్యం, ఎం మల్లేశం, కొమురయ్య, ఎం రాజు, రాజేందర్, సిద్ధమ్మ తదితరులు పాల్గొన్నారు.

సురేష్ షెట్కార్‌ను గెలిపించాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రేజింతల్, కల్‌బేమల్, రత్నాపూర్, మల్గి, మ్యురుజాపూర్ తదితర గ్రామాల్లో పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం ప్రచారం నిర్వహించారు. న్యాల్‌కల్ గ్రామంలో గిరీష్ మహారాజ్ ఇంట్లో ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కర్ సమక్షంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్ మానిఫెస్టో ప్రజలకు వివరిస్తూ.. డమ్మీ వీవీప్యాట్‌లో చేయి గుర్తుకు ఓటెయాలని సూచించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మెటల్‌కుంట తిరుపతిరెడ్డి, నల్లవల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆర్.శ్రీకాంత్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, మాజీ జెడ్పిటిసి చంద్రప్ప, రఫీయేద్దీన్ , మల్గి అజీమ్ తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల విస్తృత ప్రచారం



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని కానుకుంట, అనంతారం గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, సద్ది విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు షేక్ హుస్సేన్, తాజా మాజీ సర్పంచ్ సిమ్ముల దీప నరేందర్ రెడ్డి కార్యకర్తలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని.. తద్వారా మరింత అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల సత్యనారాయణ, చెన్నంశెట్టి సూర్యనా రాయణ, పెరుగు లక్ష్మణ్, మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నీలం మధుకు మద్దతుగా ప్రచారం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని 20, 21వ వార్డుల్లోని వెంకట్‌రెడ్డి నగర్, బీసీ సెల్ అధ్యక్షులు శ్రీ కాటారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత, మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డిగారి అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగాఓటర్లకు కాంగ్రెస్ పార్టీ విధివిధానాలను.. చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను క్షుప్తంగా వివరించారు. ఈ ఎన్నికల్లో నీలం మధును భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

నవతెలంగాణ-మనూర్



ఈ లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఖేడ్ ఎమ్మెల్యే డా పి.సంజీవ్ రెడ్డి అన్నారు. మండలంలోని రాయిపల్లి, ధన్వార్, ఊసు ర్యపల్లి, బోరంచ తదితర గ్రామాల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తనను మంచి మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించినట్టుగానే.. సురేష్ షెట్కార్‌ను అఖండ మెజార్టీతో ఎంపీగా గెలిపించాలన్నారు. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో.. నాలుగు నెలల్లోనే ఐదు గ్యారంటీలు అమలు చేశామన్నారు. సురేష్ షెట్కార్‌ను గెలిపిస్తే.. ఇద్దరం కలిసి ఖేడ్‌ను అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు. ఈ ప్రచారంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్, నాయకులు దొండిరావు, దిగంబర్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సంగారెడ్డి

బుధవారం | 08 మే 2024 | www.navatelangana.com

మాజీ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ

నవతెలంగాణ-కల్హేర్



మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన స్వగ్రామమైన ఖానాపూర్(కె) లోని నివాస గృహంలో పార్టీ మండలాధ్యక్షులు రామ్‌సింగ్, సిర్గాపూర్ ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, కల్హేర్ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి, ఎంపీటీసీ అంజయ్య సాగర్‌లు భూపాల్‌రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆంజనేయ స్వామి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులు గోపాల్ రెడ్డి, సాయ గౌడ్, నాయకులు జనార్ధన్ సార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-జహీరాబాద్

కాంగ్రెస్ పార్టీ గెలుపుతోనే అభివృద్ధి సాధ్యమని జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ అన్నారు. మొగుడంపల్లిలో మంగళ వారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని.. అందుకు తనను భారీ మెజార్టీతో గెలి పించాలన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కార్, మాజీ మంత్రి, జహీరాబాద్ ఇన్‌చార్జ్ చంద్రశేఖర్, మాజీ చైర్మెన్ మొహమ్మద్ తన్వీర్, కుతుబుద్దీన్, మక్సుద్, తాజోద్దీన్ మాట్లాడుతూ.. సురేష్ షెట్కార్‌ను గెలిపించాని కోరారు.



సొంత గూటికి చేరిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-కల్హేర్

రెండ్రోజుల క్రితం బీజేపీలో చేరిన సిర్గాపూర్ మండల పరిధిలోని కడ్పల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం తిరిగి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి తిరిగి ఆహ్వానించారు. కాగా బీజేపీ ఎంపీ అభ్యర్థి బీ.బీ పాటిల్ మాయ మాటలతో తమకు కమలం కండువా కప్పారని.. తాము మనస్ఫూర్తిగా బీజేపీలో చేరలేదని పార్టీ మారిన వారు తెలిపారు. తాము బీఆర్ఎస్‌లోనే ఉంటామని.. పార్టీ కోసమే పనిచేస్తామన్నారు. అటు కాంగ్రెస్, ఇటు బీజేపీ నాయకులు మాయ మాటలతో తమ కార్యకర్తలను పార్టీ మారుస్తున్నారని.. ఇది సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. పార్టీలో తిరిగి చేరిన వారిలో మోహన్ రెడ్డి, హమ్మద్ సాబ్, భూమురెడ్డి, రమేష్, ముంపల బాలయ్య, అబ్బు సాబ్,బాబా సాహెబ్, బెగరి రాములు, మున్నూరు నాగభూషణ్ తదితరులు ఉన్నారు.



బొల్లారంలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని కేబీఆర్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీలో పి.రాజిరెడ్డి, గూడెం యాదమ్మ అధ్యక్షతన మున్సిపల్ చైర్మెన్ కొలన్ రోజా బాలారెడ్డి, మాజీ జెడ్పీటీసీ కొలను బాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొలను రవీందర్‌రెడ్డి, వి.హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలను బాల్ రెడ్డి మాట్లాడుతూ.. మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకట్రామిరెడ్డి నుంచి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్లు బాచుపల్లి జైపాల్ రెడ్డి,వేణుపాల్ రెడ్డి, యాదిరెడ్డి, పి.లక్ష్మణ్ రెడ్డి, బీరప్ప యాదవ్,శైలజ, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు

నవతెలంగాణ-మనూర్

మండలంలోని పుల్కుర్తి గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.సంగారెడ్డి, మారుతీరావు సమక్షంలో సుమారు 50 మంది బీఆర్ఎస్‌లో చేరారు. చేరిన వారిలో భూమయ్య, పాండు, నర్సిములు, కృష్ణ తదితరులున్నారు.



బీజేపీ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-జిన్నారం

మెదక్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావుకు మద్దతుగా పార్టీ శ్రేణులు మండల పరిధిలోని అండూరు, రాళ్లకత్వ, శివానగర్, కొడకంచి, మాదారం, నల్తూరు, కిష్టయ్యపల్లి, కాజిపల్లి గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి.. బీజేపీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి, నాయకులు నర్సింగరావు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రతాపరెడ్డి రాజిరెడ్డి, అశోక్, వెంక టేష్, రాజు, సుధాకర్ శంకర్, కొండరాజు, దోమడుగు రమేష్, సతీష్ ,కమ్మరి కృష్ణ, సిహెచ్ వెంకటేష్, ఎల్లేష్, పద్మారావు, బూత్ అధ్యక్షులు ఆకుల రాము తదితరులు పాల్గొన్నారు.



మనూర్ : నాగల్గిద్ద మండలంలోని వివిధ గ్రామాల్లో బీజేపీ శ్రేణులు మంగళ వారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో పార్టీ సీనియర్ నాయకులు నిజనంద రెడ్డి పాటిల్, కే ఈశ్వరప్ప, కృష్ణ, దత్తు రెడ్డి పాల్గొన్నారు.

సామాన్య ప్రజలకు ట్రాఫిక్‌తో ఇబ్బందులు రావొద్దు

జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



సామాన్య ప్రజా జీవనానికి ట్రాఫిక్ వల్ల ఇబ్బందులు రావొద్దని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ప్రధాన పట్టణాలైన సంగారెడ్డి, పటాన్‌చెరులో రద్దీ పెరిగి ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. ఈ సమస్యకు పరిష్కారం గురించి సంగారెడ్డి, పటాన్‌చెరు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌లతో చర్చించినట్టు చెప్పారు. సంగారెడ్డి పట్టణంలో పాత బస్‌స్టాండ్ నుంచి ప్రభుత్వ పాఠశాల వరకు, ప్రభుత్వ ఆసుపత్రి నుంచి గ్రంథాలయం వరకు, బొలార్డ్స్ ఏర్పాటు చేయడం, ఐ.బి సిగ్నల్ వద్ద బొలార్డ్స్ ఏర్పాటు చేసి, ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయడం, పోతిరెడ్డిపల్లి చౌరస్తా నుంచి హైద్రాబాద్ బస్‌స్టాప్ వరకు బొలార్డ్స్ ఏర్పాటు చేసి, ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయడం, కంది చౌరస్తాలో తరచూ ట్రాఫిక్ జామ్ నియంత్రించడానికి యు-టర్న్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పటాన్‌చెరు బస్‌స్టాప్ ఎదురుగా రోడ్డుపై ఆటోలు నిలిపే ప్రదేశాన్ని ఖాళీ చేయించి, రోడ్డు వెడల్పు చేయడం.. ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయడం, అదేవిధంగా అంబేద్కర్ చౌక్ నుండి పోలీస్ స్టేషన్ ముందు వైపు బొలార్డ్స్ ఏర్పాటు చేసి ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పటాన్చెరు మార్కెట్ రోడ్ యూటర్న్ క్లోజ్ చేయడం, నవపాన్ ఎక్స్‌రోడ్డు వద్ద రోడ్డు వెడల్పు చేయడంతో పాటు ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వద్ద రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లను తీసివేయడంతో పాటు సైన్ బోర్డులను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఔటర్ రింగ్ రోడ్ వద్ద వాహనాలు నిలుపకుండా నో-స్టాప్ బోర్డులు ఏర్పాటు చేయడం, పాశమైలారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద బొలార్డ్స్ ఏర్పాటు చేసి ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. లక్డారం చౌరస్తాలో గుంతలను పూడ్చడం, రోడ్డు వెడల్పు చేయడం, ఫ్రీ లెఫ్ట్ ఏర్పాటు చేయడం జరిగింది. డి మార్ట్ గోడౌన్ వద్ద కొత్తగా యూటర్న్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. సంగారెడ్డి, పటాన్‌చెరు పట్టణంలో ఫుట్‌పాత్‌పై వ్యాపారం చేసుకుంటున్న చిరు వ్యాపారులకు కౌన్సిలింగ్ నిర్వహించామన్నారు. రోడ్డుకు ఇరు వైపులా.. ఫుట్‌పాత్‌పై పువ్వులు, పండ్ల షాప్‌లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగజేస్తున్నారని, తద్వారా రోడ్డు ప్రమాదాలకు దారి తీస్తుందన్నారు. కాబట్టి ఆ షాప్‌లను వెనుకకు జరుపుకోవాలని, తమషాప్‌కు వచ్చిన వాహనదారులు వాహనాలు రోడ్లపై పెట్టకుండా చూసుకోవాల్సిన భాద్యత షాప్ యజమానుల దేనన్నారు. ఆదేవిధంగా కొందరు షాప్ యజమానులు సాయంత్రానికి ఇంటికి వెళ్ళే సమయంలో ఆ షాప్ వ్యర్థాలను అక్కడే రోడ్లపై వదిలి వెళుతున్నారని, ఆ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై దుకాణాలు ఏర్పాటు చేసిన వ్యాపారులపై టౌన్ న్యూసెన్స్ చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా ప్రజల శ్రేయస్సు కోసం జిల్లా పోలీసు శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని, సంగారెడ్డి జిల్లా ప్రజలు, వాహనదారులు కూడా ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు శాఖకు సహకరించాలన్నారు.



కల్లాల్లో తడిసిన ధాన్యం

నవతెలంగాణ-గుమ్మడిదల

కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టుకున్న వరి ధాన్యం గుమ్మడిదల గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి వరిధాన్యం తడిసిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాల వద్ద హమాలి కూలీలను ఏర్పాటు చేసి త్వరగా ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కేవలం పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ యంత్రాంగం మొత్తం వాటిపైనే దృష్టి సారిస్తున్నారని.. రైతులను కూడా పట్టించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



అక్రమ మద్యం పట్టివేత

నవతెలంగాణ-వట్‌పల్లి

అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటన మండలంలోని మరువెల్లి గ్రామ శివారులో మంగళవారం జరిగింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. వట్‌పల్లి ఎస్సై కోటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా.. ఖాదీరాబాద్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మద్యాన్ని తరలిస్తూ పట్టుబడ్డారు. దాంతో వారిని అదుపులోకి తీసుకుని.. స్టేషన్‌కు తరలించినట్టు ఎస్సై తెలిపారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.10వేల వరకు ఉంటుందని చెప్పారు.

ఆఖరి సమావేశానికి అందరూ గైర్హాజరే..

ఖాళీ కుర్చీలతో సర్వసభ్య సమావేశం వెలవెల

నవతెలంగాణ-వట్‌పల్లి

మూడు నెలలకొకసారి జరిగే సర్వసాధారణ సమావేశం అధికారుల గైర్హాజరుతో.. ఖాళీ కుర్చీలతో వెలవెలబోయింది. ఎంపీపీ పత్రి కృష్ణవేణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో శశి ప్రభ మంగళవారం నిర్వహించారు. అయితే ఈ సమావేశానికి సభ్యులెవరూ హాజరుకాకపోవడంతో.. ఉదయం 11.30 గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమైంది. కాగా మండల సర్వసాధన సమావేశం ప్రారంభించాలంటే 9 మంది ఎంపీటీసీల్లో ముగ్గురికి పైన ఉండాలి. అయితే మంగళవారం నిర్వహించిన సమావేశానికి సభ్యులెవరూ రాకపోవడంతో.. సమావేశం ప్రారంభించడానికి వీల్లేకుండా పోయింది. దాంతో పలుసార్లు ఎంపీటీసీలకు ఎంపీడీఓ ఫోన్ చేసి సమావేశానికి రావాలని విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ఎవరూ కూడా రాలేదు. చివరికీ ఎంపీపీ పత్రి కృష్ణవేణితో పాటు కాదీరాబాద్ ఎంపీటీసీ మాత్రం హాజరు కాగా.. పోతులగూడా ఎంపీటీసీ నాగరాజును బతిమలాడి రప్పించుకున్నారు. దాంతో ఎట్టకేలకు సమావేశం ప్రారంభం అయింది. ఎన్నికల సందర్భంగా డ్యూటీలు వేయడంతో 22 శాఖలకు సంబంధించిన అధికారులకు కేవలం 6 శాఖలకు సంబంధించిన అధికారులు మాత్రమే పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కళ్యాణ లక్ష్మి, బర్త్, డెత్ ట్ సర్టిఫికెట్ల మంజూరు కోసం కొన్ని అనివార్య కారణాలతో ఇబ్బందులు తలెత్తుతున్న మాట వాస్తమేనన్నారు. కార్యాలయంలో కొంతమంది జూనియర్ అసిస్టెంట్లకు విధుల నిర్వహణ పట్ల అవగాహన లేకపోవడంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. అయినప్పటికీ ఎప్పటికప్పుడు వారితో సమావేశం అవుతూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు. లబ్ధిదారులెవరైనా ఉంటే తనను నేరుగా కలవాలన్నారు. కాగా సమావేశం అరగంటలోపే ముగిసింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీస అపర్ణ, ఎంపీఓ యూసుబ్, హెల్త్ డిపార్ట్మెంట్, ఐసీడీఎస్ సూ పర్వైజర్లు, మిషన్ భగీరథ, పంచాయతీరాజ్ ఏఈ, ఐకెపి, ఆదర్శ పాఠశాల ఏఈ, ఈజీఎస్, అధికారులు పాల్గొన్నారు.





మాటలు కాదు.. కాంగ్రెస్ చేతల ప్రభుత్వం



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణఖేడ్‌లో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల, కార్మికుల, దళితుల, మైనార్టీల హక్కులను కాలరాసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోన్నదన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ యువతను మోసం చేసిందన్నారు. కానీ నిరుపేదలు, యువత, ప్రజల కోసం ఆలోచించేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్నారు. ఆ దిశగానే ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను కూడా చేపడుతున్నదన్నారు. కాబట్టి జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రాకేష్ షెట్కార్ మాట్లాడుతూ.. పేదల బంగారు భవిష్యత్తు కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సురేష్ షెట్కార్ గెలుపు కోసం కలిసికట్టుగా పని చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గెలుపు కోసం నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ దీపాదాస్ మున్షి అన్నారు. సోమవారం రాత్రి మాజీ మంత్రి కీర్తిశేషులు మహమ్మద్ ఫరీదోద్దీన్ ఇంట్లో సురేష్ షెట్కార్‌తో కలిసి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు కోసం పలు సూచనలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా బరిలో ఉన్న పార్టీ అభ్యర్థులందరు కూడా విజయంక మోగించనున్నట్టు ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా కాంగ్రెస్ నాయకులు ఎవరికి వారే.. యమునా తీరే అనే చందంగా ప్రచారం నిర్వహిస్తున్నారనే సమాచరంతో.. ఈ సమావేశాన్ని నిర్వహించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ చంద్రశేఖర్, ఫిలిం డెవలప్మెంట్ సంస్థ చైర్మెన్ గిరిధర్ రెడ్డి, టీఎస్ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్, మాజీ మున్సిపల్ చైర్మెన్ సుభాష్ గుప్తా ల తదితరులు పాల్గొన్నారు.

దీపాదాస్ మున్షికి ఘన సన్మానం..

తమ స్వగృహానికి మొదటిసారి వచ్చిన దీపాదాస్ మున్షిని టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహమ్మద్ తన్వీర్ పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కీర్తిశేషులు ఫరీదొద్దీన్ గురించి.. ఆయనతో కలిసి పని చేసిన అనుభవాన్ని నాయకులతో పంచుకున్నారు.

వెంకట్రామిరెడ్డి విజయం ఖాయం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



వెంకట్రామిరెడ్డి విజయం ఖాయమని మాజీ ఎంపీపీ కొలను రవిందర్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని ఐడిఏ కాలనీలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా మంగళవారం గడపగడప ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, రాము, చిరంజీవి, విక్కీ, సంతోష్, నరేశ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.



నీలం మధును మద్దతుగా సీపీఐ(ఎం) ప్రచారం

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఇండియా కూటమి అభ్యర్థి నీలం మధును మెదక్ ఎంపీగా గెలిపించాలని కోరుతూ బొల్లారంలోని వివిధ కాలనీల్లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య మాట్లాడుతూ.. ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించడం ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ప్రజల సమస్యలను ఏజెండాగా తీసుకొని పనిచేస్తారన్నారు. దేశంలో బీజేపీ ఓడిపోతేనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. దేశంలో నిత్యం అల్లకల్లోలం, మత కొట్లాటలు, ప్రజల మధ్య చీలికలు జరిగే అంశాల మీద చర్చ తప్పా.. ప్రజల సమస్యల మీద చర్చ జరగలేదన్నారు. అందుకే బీజేపీని మూడోసారి అధికారంలోకి రానివ్వొద్దని కోరారు. అందుకే ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు నాగేశ్వరరావు, భాస్కర్‌రెడ్డి, శేఖర్, వెంకటేశ్వర్, సత్తయ్య రాజు పాల్గొన్నారు.

'బీఆర్ఎస్‌ను గెలిపించుకుందాం.. అభివృద్ధి సాధిద్దాం'

నవతెలంగాణ-జహీరాబాద్



'పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించుకుని జహీరాబాద్‌లో మరింత అభివృద్ధి చేసుకుందాం' అని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ఒకటి, 24 వార్డుల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌ను గెలిపించుకోవడం ద్వారా ఎమ్మెల్యే నిధులతో పాటు ఎంపీ నిధులను తెచ్చుకొని రెట్టింపు వేగంతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివకుమార్, ఎన్నికల ఇంచార్జి దేవిప్రసాద్, డీఆర్‌యూసీ మెంబెర్ షైక్ ఫరీద్, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ కౌన్సిలర్ నామ రవి కిరణ్, బండి మోహన్, అబ్దుల్లా, బరూర్, దత్తాత్రి ముదిరాజ్, వహీద్,లక్కీ శ్రీనివాస్, ప్రభు,శివప్ప,ఖలీం, తులసి దాస్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాలపై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-న్యాల్‌కల్



లోక్‌సభ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసుకోవాలని.. 62 పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు విద్యుత్, తాగునీరు, టెంట్లు, పంచాయతీ సెక్రటరీలు త్వరగా సిద్ధం చేసుకోవాలని మండల ఇంచార్జ్ ఎంపీడీవో సురేష్ అన్నారు. న్యాల్‌కల్ ఎంపీడీవో ఆఫీసులో పంచాయతీ కార్యద ర్శులకు, ఉపాధి హామీ టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎంపీడీవో సురేష్ మంగళవారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. ఎండాకాలంలో ఉపాధి హామీ పనులు, కూలీల పెంచుట, కూలికి తగిన పని కల్పించాలని, సరైన కొలతలు ప్రకారం డబ్బులు చెల్లించాలని పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహించి పోలీస్ సిబ్బందికి భోజన సదుపాయం కల్పించాలని ఈ సమీక్షా సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ రంగారావు, పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మల్లేపల్లి మాజీ సర్పంచ్

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ శివాలీలా జగదీశ్వర్ బీఆర్ఎస్‌ను వీడి మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మెదక్ ఎంపి అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఆయనతో పాటు మాజీ వార్డు మెంబెర్స్ లక్ష్మి కాంత్ రెడ్డి, సుధాకర్, తలారీ శేఖర్, జాకీరాబీ, గ్రామస్తులు శ్రీనివాస్ విజయరావు, వడ్ల రమేష్, రాంచందర్, వెంకటేశం, షేక్ కలిమ్, యాకోబు, చంద్రయ్య, రహీమద్‌అలీ, చోటు జశ్వంత్‌లు ఉన్నారు.

జోరుగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ప్రచారం

నవతెలంగాణ-పెద్దశంకరంపేట



మే 13 న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ కుమార్ శెట్కార్ గెలుపు కోసం మండలం లోని అన్ని గ్రామాలలో ప్రచారం జోరుగా కొనసాగుతుంది. మంగళ వారం పెద్దశంకరంపేటతో పాటు కమలాపురం మల్కాపూర్ మూసాపేట్ తిర్మలాపూర్ లో కాంగ్రెస్ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధు మాట్లాడుతూ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే ప్రభుత్వ ఆరు గ్యారంటీ ల పథకాలను అమలు చేసిందని అన్నారు. రాబోయే రోజులు లో ఇందిరమ్మ ఇల్లు ,మహిళ లకు 2500 గ్యాస్ సిలండర్ పథకాలు అందుతున్నాయన్నారు . ఈ కార్యక్రమం లో నాయకులు నారాయణ గౌడ్ రాజేందర్ గౌడ్ వేణు గౌడ్ ఆర్ ఎస్ సంతోష్ పున్నయ్య బాను గౌడ్ గంగారెడ్డి సాయిరెడ్డి అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీఎం పెళ్లిరోజు వేడుకలు

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెళ్లి రోజును మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వారి దాంపత్యజీవితం కొనసాగాలని కోరుకుంటున్నామన్నారు. ఇలాంటి పెళ్లి రోజులు ఇంకా ఎన్నెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మారుతి, పట్టణ అధ్యక్షులు నసీరుద్దీన్ ,ఎం ఎస్ ఎస్ ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రమావత్ వినోద్, మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, నార్లాపూర్ తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ మహిళలకు బ్యూటీ పార్లర్‌లో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-మనోహరాబాద్

స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం సంగారెడ్డిలో బ్యూటీ పార్లర్ మేనేజ్మెంట్‌లో నెలరోజుల పాటు మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన గ్రామీణ మహిళలకు (18 సం నిండి ఉండి 45 సం లోపు) ఉచితభోజన, ఉచిత వసతితో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు ఎస్‌బిఆర్ ఎస్ఈటి ఐ డైరెక్టర్ వంగా రాజేంద్ర ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేసినట్లు మనోహరాబాద్ మండలం ఏపీఎం పెంట గౌడ్ పేర్కొన్నారు బ్యూటీ పార్లర్ శిక్షణ మే 20 నుండి ప్రారంభం అవుతుంది. ఆసక్తి కలిగిన మహిళలు రేషన్ కార్డ్ జిరాక్స్ఆధార్ కార్డ్ జిరాక్స్, పదవ తరగతి మెమో జిరాక్స్, నాలుగు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలుబ్యాంక్ అకౌంట్ వివరాలతో హాజరుకావాలన్నారు పూర్తి వివరాలకు 9490103390, 9490129839 నెంబర్ కి సంప్రదించాలని పెంటా గౌడ్ సూచించారు.

సొంత గూటికి చేరిన రోమాల రాజు

నవతెలంగాణ-నార్సింగి

బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు ఎస్సీ సెల్ అధ్యక్షుడు రోమాల రాజు సోమవారం దుబ్బాక కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెంటనే విషయం తెలుసుకున్న నార్సింగి జెడ్పీటీసీ బానాపురం కృష్ణా రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, బీఆర్ఎస్ నాయకుడు శ్రీకాంత్ గౌడ్ మంగళవారం రోమాల రాజు ను కలిసి మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ లో ఎంతో క్రియాశీలంగా ఉంటూ, పార్టీ పటిష్టతకు కృషి చేసిన రాజుకు ఎదురైన సమస్యలను గూర్చి అడిగి తెలుసుకుని పరిష్కార హామీ ఇచ్చి బుజ్జ గించారు. అనంతరం కృష్ణా రెడ్డి, మైలారం బాబు, శ్రీకాంత్ గౌడ్, రోమాల రాజు లు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో కలవగా, ఎమ్మెల్యే రోమాల రాజు ను బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి తిరిగి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కి కార్యకర్తలు, నాయకులు వెన్న ముక లాంటి వారని, తాను ప్రతి కార్యకర్తను స్వంత మనిషి లా కాపాడు కుంటానని అన్నారు. నాయకులకు, కార్యకర్తలకు ఏదైనా సమస్యలు ఉంటే స్థానిక నాయకత్వం తో చర్చ జరిపి తన దష్టికి తీసుకు రావాలని, ఇతర పార్టీల నాయకులను నమ్మవద్దని, తానే స్వయంగా నాయకుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. స్వంత గూటికి తిరిగి వచ్చినందుకు సంతోషంగా ఉందని, కొన్ని సమస్యల వల్ల పార్టీ మారానని, అయితే ఇప్పుడు తనకు కనువిప్పు కలిగిందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని మండలంలో బలోపేతం చేయడం, పార్లమెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట రామ రెడ్డి కి భారీ మెజార్టీ కలిపించడం తన లక్ష్యమని ఈ సందర్భంగా రోమాల రాజు పేర్కొన్నారు.

'ఉపాధి' పనుల దగ్గర ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న చోట కూలీల వద్దకు, మామిడి టంకర్లు చేస్తున్న కూలీల దగ్గరకు మంగళవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనుమాల మోహన్ రెడ్డి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ మసూద్ అలీ వెళ్లి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు చేయి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రవేశపెట్టిందని కులమతాలకతీతంగా పేద వర్గాల ప్రజలు పనిచేసుకొని బతకాలని మంచి పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. బలహీనవర్గాల ముద్దుబిడ్డ నీలం మధు ముదిరా జును ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు అందరూ ఏకమై కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. బిజెపి ప్రభుత్వము తెలంగాణకు చేసింది ఏమీ లేదని పెట్టుబడులు పరిశ్రమలు గుజరాత్ లోనే ఏర్పాటు అవుతున్నాయని తెలంగాణకు మొండి చేయి చూపారన్నారు. బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా కుంభకోణాల మయంలో కొట్టుమిట్టాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అందే కొండల్ రెడ్డి, రంగా రమేష్, బొజ్జ భాస్కర్ గౌడ్, శ్రవణ్, మన్నే చింటూ, బొజ్జ మహేందర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఉరుములు మెరుపులతో భారీ వర్షం..



నవతెలంగాణ - నార్సింగి

భానుడి భగ భగలు... పెరిగిన ఉష్ణోగ్రతల వల్ల మండల ప్రజలు సతమత మయ్యారు. మంగళవారం తెల్లవారు జామున, సాయంత్రం ఒక్క సారిగా వాతావరణం చల్లబడి ఉరుములు మెరుపులతో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. కురిసిన వర్షం వల్ల అప్పటి వరకు కలిగిన ఉష్ణ వేడి తో ప్రజలు ఉపశమనం పొందారు. ఇదిలా ఉండగా మండల వ్యాప్తంగా వరి కోతలు దాదాపు పూర్తి అయ్యాయి. కొన్ని చోట్ల కోతలు జరగలేదు. మంగళవారం ఈదురు గాలులతో కురిసిన వర్షం వల్ల పొలాలలో మిగిలిపోయిన వడ్లు రాలి రైతులకు నష్టం జరిగింది. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం పొలాల్లో రాలిపోవడం వల్ల, కొనుగోలు కేంద్రానికి తరలించిన వడ్లు నానడం, కొన్ని చోట్ల కొట్టుకు పోవడం వల్ల నష్టాన్ని కలిగించింది. దాంతో రైతులు లబోదిబో మంటున్నారు. ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి వడ్లు కొనుగోలు వేగవంతం చేయాలని, తమకు నష్టం కలగకుండా చూడాలని రైతులు కోరారు. మామిడి పండ్ల సీజన్ కావడంతో వల్ల ఈదురు గాలులకు కాయలు రాలి తోటల యజమానులకు నష్టాన్ని కలిగించింది. ఏది ఏమైనా గానీ మండలం లో కురిసిన వర్షం వల్ల లాభ నష్టాలు రెండూ జరిగాయి.

కాంగ్రెస్ శ్రేణుల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నార్సింగి



పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో మండలం లో అన్ని రాజకీయ పార్టీలు తమ ప్రచార జోరును పెంచాయి. మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు రైతు కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఎన్నం రాజేందర్ రెడ్డి, టీ జే ఎస్ జిల్లా నాయకుడు బాలరాజు గౌడ్ లు పార్టీ నాయకులతో కలిసి నార్సింగి పట్టణ కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న, చేయబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. శాసన సభ ఎన్నికలలో ఇచ్చిన ఆరింటిలో అయిదు హామీలను అమలు చేస్తున్న విషయాన్ని వివరించారు. బీజేపీ రాజ్యాంగాన్ని మారుస్తానని అంటుందని, రిజర్వేషన్ లను రద్దు చేస్తామని అంటుందని అన్నారు. భారత రాజ్యాంగం ఇచ్చిన స్వాతంత్ర్యం, కల్పించిన రిజర్వేషన్ ల వల్లనే నేడు బడుగు బలహీన వర్గాల వారు సైతం మంచి మంచి ఉద్యోగాలు, పదవులు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తే స్వాతంత్రానికి ముందు నాటి రోజులు మళ్ళీ వస్తాయని, కుల మత భేదాల తో దేశ అభివృద్ధి ఆగిపోతుందని, అందరికీ చీకటి రోజులు వస్తాయని వివరించారు. లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఆవశ్యకతను వివరించారు. మెదక్ కాంగ్రెస్ లోక్సభ అభ్యర్థిగా నీలం మధు కే ఓటు వేసి మెదక్ గడ్డ పైనా, కేంద్రం లోనూ కాంగ్రెస్ జెండా ఎగుర వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, మైనారిటీ నాయకులు ఎండీ జహీర్ ఖురేషి, ఎండీ సాదఖ్,యూనుస్, ఖుర్షీద్‌ఖాన్, న్యాయవాది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట : మండల కేంద్రంలో, నగరం తండాలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు చేయి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని మెదక్ నియోజకవర్గ ప్రజలు గమనించాలన్నారు. భారత దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలందరికీ సమన్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, పట్టణ అధ్యక్షుడు నసిరుద్దీన్, ఎం ఎస్ ఎస్ ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, భూమా గౌడ్, మంగిల్పల్లి స్వామి, పంజ ఎల్లయ్య మహేష్ గౌడ్, సాకలి కుమార్ పాల్గొన్నారు.

బీజేపీ, కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వాలు..

- తెలంగాణ భవిష్యత్, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలి
- కాంగ్రెస్ ప్రభుత్వ రైతులకు శాపంగా మారింది
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్





నవతెలంగాణ-మెదక్

ప్రజలకు ఇచ్చిన హామీలను, పథకాలను అమలు చేయలేక తెలంగాణను ఆగం చేస్తున్న అసమర్థ బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పి తెలంగాణ భవిష్యత్, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి మద్దతుగా మంగళవారం రాత్రి మెదక్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి రోడ్ షో నిర్వహించారు. అనంతరం స్థానిక రాందాస్ చౌరస్తాలో ఏర్పాట చేసిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్లో కేసీఆర్ మాట్లాడుతూ.. చైతన్యవంతమైన మెదక్ నియోజకవర్గంలో ప్రజలు మంచి తీర్పు ఇవ్వాలన్నారు. ఐదునెలల కిందట తెలంగాణ ఎట్లా ఉండే.. ఇప్పుడు ఏ విధంగా ఆగమవుతుందనే విషయాన్ని అందరూ గమనిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అని అరచేతిలో వైకుంఠం చూపించి యావత్ తెలంగాణ ప్రజానికాన్ని దగా, మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఇష్టం వచ్చిన వాగ్దానాలు చేసి ఏ హామీని నెరవేర్చలేదన్నారు. మహిళకు ఉచిత బస్సు ఒక్కటి మాత్రమే పెట్టారని, దాంతో మహిళలు కొట్టుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని తెలిపారు. ఉచిత బస్సు కారణంగా ఆటో కార్మికులు రోడ్డునపడి ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రైతుబంధు అందరికీ వచ్చిందా అని ప్రశ్నించారు. ఎన్నికల నిబంధనలు అడ్డు పెట్టి రైతు బందును ముంచే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అంటూ ధ్వజమెత్తారు. మెదక్ లో మహిళలకు రూ.2500 వచ్చినయట కదా, ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేనే కదా గెలిచింది మరి రాలేదా అని విమర్శనాస్త్రాలు గుప్పించారు. కొత్త పథకాలను పక్కనపెడితే పాత పథకాలను సైతం అమలు చేసే పరిస్థితిలో కాంగ్రెస్ లేదని మండిపడ్డారు. రైతులకు రూ.లక్ష వరకు రుణమాఫీ చేస్తానని రూ.30వేలకోట్లు రుణమాఫీ చేశామన్నారు. రూ.2లక్షల రుణం తీసుకుంటే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్త అని ముఖ్యమంత్రి చెప్పిండు, మరి మాఫీ జరిగిందా అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చామని, చెక్ డ్యాం లు నిర్మించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడెందుకు కరెంట్ కోతలు వస్తున్నాయని, తాగు, సాగు నీరు ఎందుకు వస్తలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్ని రకాలుగా శాపంగా మారిందని తెలిపారు. కాంగ్రెస్ చేసే మోసాల నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్నారు. కొత్త జిల్లాలను తీసేస్తాని అని సీఎం చెబుతున్నాడని, దాంట్లో మెదక్ జిల్లా తీసేస్తా అంటున్నాడని తెలిపారు. మెదక్ జిల్లా ఉండాలంటే మెదక్ పార్లమెంట్ అభ్యర్థిగా వెంకట్రామిరెడ్డి గెలిపించుకోవాలన్నారు. మెదక్ కోసం యుద్ధం చేద్దామా?' అని ప్రశ్నించగా.. చేద్దామని జనం నినదించారు. బిజెపి ప్రభుత్వం పదేళ్ల నుంచి ఏమి చేయాలే అని, మోడీ చేపినట్లు సబ్ కా సాత్ సబ్ కా వికాస్ జరిగిందా అని ప్రశ్నించారు. పేదల కష్టాలు, బాధలు తీర్చే ఎజెండాలు ఏమీ ఆ పార్టీ కి ఉండవన్నారు. ప్రజలను మోసం చేసి గద్దెనెక్కి మళ్ళీ మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. పాత మెదక్ జిల్లాలో పుట్టినవాడిని కాబట్టి చాలాప్రేమతో ఇక్కడ మెడికల్ కాలేజీ తెచ్చుకోవడం జరిగిందని, రామాయంపేట డివిజన్ చేసుకోవడం జరిగిందన్నారు. మెదక్ ప్రాంత ప్రజలు కోరిన కోర్కెలు నెరవేర్చినట్లు తెలిపారు. ఇదే కాంగ్రెస్, టీడీపీ రాజ్యంలో ఘనపురం ఎలా నాశనం చేశారో తెలుసని, అందరూ బాధలు అనుభవించారని తెలిపారు. దాదాపు రూ.150కోట్లతో ఘనపురం ఆనకట్టను బాగా చేసి ఎత్తుపెంచి బాగు చేసున్నమని తెలిపారు. మెడికల్ కాలేజ్, 100 పడకల ఆసుపత్రిని తీసుకొస్తే, దాన్ని కాంగ్రెస్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ప్రభుత్వం 50 పడకలకు కుదించిందన్నారు. ఏడుపాయల వనదుర్గ భవానీ జాతర ఘనంగా జరగాలని రూ.100కోట్లు మంజూరు చేశామని, మెదక్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50కోట్లు మంజూరు చేస్తే దాన్ని రద్దు చేశారని, రామాయంపేట మున్సిపాలిటీకి రూ.25కోట్లు మంజూరు చేస్తే దాన్ని ముంచేసి వాపస్ తీసుకుపోతున్నారని మండిపడ్డారు. కొత్త హామీలు చేయక పోయినా పాత ప్రభుత్వంలో చేసిన మంజూరు వాటన్నింటిని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాలను అందరూ గమనించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్ ను, ఆత్మ గౌరవాన్ని కాపాడుకోవాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలని తెలియజేశారు. మోడీ ఎంత గ్యాస్.. అంతే రఘునందన్ రావు అని, దుబ్బాకలో ప్రభాకర్ రెడ్డి చేతిలో చిత్తు చిత్తుగా ఓడిపోయాడని తెలిపారు. విద్యావంతుడు కలెక్టర్ గా పనిచేసిన అనుభవం ఉన్న మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రమిరెడ్డిని గెలిపించాలని కోరారు. వెంకట్రామిరెడ్డిని గెలిపిస్తే 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటుచేసి పేద విద్యార్థులకు సహాయం చేస్తాడని, నియోజకవర్గానికి కళ్యాణ మండపం ఇస్తా అని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్పర్సన్ హేమలత, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, ఫారుక్ హుస్సేన్, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, నాయకులు బట్టి జగపతి, కంటారెడ్డి తిరుపతి రెడ్డి, మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉరుములు మెరుపులతో వడగళ్ల వర్షం

- వర్షంతో చల్లబడిన వాతావరణం
- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- ఈదురు గాలులకు ఎగిరిన పైకప్పులు

నవతెలంగాణ-మెదక్

నిప్పుల కొలిమిని తలపించే ఎండల నుంచి మెతుకు సీమ ప్రజలకు కాస్త ఊరట లభించింది. అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్న తరుణంలో మంగళ వారం సాయంత్రం కురిసిన అకాల వర్షంతో వాతా వరణం ఒక్కసారిగా చల్లబడింది. దీంతో హమ్మయ్య అంటూ ప్రజలు ఉపశమనం పొందారు. ఇదేక్రమంలో కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోగా, ఈదురు గాలులకు ఇంటి పైకప్పులు ఎగిరిపోయాయి.

మెదక్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వర్షాలు మోస్తరుగా కురిశాయి. సుమారు అరగంట పాటు కురిసిన వర్షానికి వేసవి తాపం చల్లారింది. నిత్యం 45 డిగ్రీల ఉష్ణోగ్రత, ఉక్కపోతలతో నిప్పుల కుంపటిని తలపించిన వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటుచేసుకున్నాయి. అకాల వర్షంతో అన్నదాతలు కళ్లాల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోయింది. వాతావరణంలో మార్పులను గమనించిన అన్నదాతలు ధాన్యం తాడువకుండా టాపర్లను రక్షణగా వేశారు. పలు చోట్ల వీధులు బురదమయం అవగా రోడ్ల పై ఏర్పడిన గుంతల్లోకి నీరు చేరాయి. ఈదురు గాలులతో కూడిన అకాల వర్షంతో మెదక్ మండలం మల్కపూర్ తండాకు చెందిన దారవత్ యాదగిరి, రూప్ సింగ్ లకు చెందిన ఇంటి పై కప్పు రేకులు ఎగిరిపోయాయి. ఈ సంఘటనలో రేకులు ఎగిసిపడటంతో పది గేదెలకు, కుటుంబీకులు ఇద్దరికీ గాయాలయ్యాయి. ప్రభుత్వం తమను ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని బాధిత కుటుంబీకులు వేడుకున్నారు.







రఘునందన్ కోసం బిజెపి నేతల ప్రచారం

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో మంగళవారం నాడు బిజెపి శ్రేణులు ఇంటింటా ప్రచారం మొదలుపెట్టారు. 3వ, 4వ, వార్డులో తిరుగుతూ మెదక్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి రఘునందన్‌రావుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బాబు, జాల పోశయ్య గేరి గంటి బాబులు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో భారతదేశానికి గుర్తింపు తెచ్చిన ఏకైక వ్యక్తి నరేంద్ర మోడీ అని అన్నారు. అవినీతికి తావు లేకుండా భారతదేశాన్ని పరిపాలించిన నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో మావురం లక్ష్మణ్, పద్మ, జాల మణెమ్మ, మంగలి రామవ్వ ,పోచవ్వ , పున్నవ్వ , తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించాలి



నవతెలంగాణ - మెదక్

మతోన్మాద బీజేపీని ఓడించి ఇండియా కూటమి మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధును గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. బసవరాజు అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని 16వ వార్డు లోని గోలకొండ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ సిపిఎం నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి, దాని మిత్రపక్షాలను ఓడించాలని సిపిఎం పార్టీ మెదక్ జిల్లా కమిటీ ప్రజానీకానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. మోడీ 10 ఏళ్ల పాలనలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎమర్జెన్సీని మించిన నియంతృత్వ పోకడలకు పోతుందన్నారు. మత ప్రాదిపదిక మీద ప్రజల మధ్య విభజన సృష్టిస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడానికి వామపక్షాల బలం మాత్రమే చాలదని, దేశంలోని లౌకిక శక్తులన్నీ ఇందుకోసం పూనుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే లక్ష్యంతో ఉన్న ప్రతిపక్షాలన్నీ ఇండియా కూటమి పేరుతో ఒక సమూహంగా ఏర్పడ్డాయన్నారు. అందులో ప్రధాన పాత్ర కాంగ్రెస్ పార్టీ వహిస్తోందన్నారు. మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేసే దిశగా పాలన కొనసాగిస్తుందన్నారు. ప్రజల నిత్యవసర ధరలు ఆకాశానికి అంటుతాయన్నారు. కార్మికులకు ప్రశ్నించే హక్కులు లేకుండా నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందన్నారు. రాష్ట్రాల హక్కులను, అధికారాలను మోడీ ప్రభుత్వం హరించి వేస్తున్నదని తెలిపారు. కావున రాష్ట్రంలో ప్రజాస్వామ్యంలో విలువలు రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను కాపాడుకోవాల్సిన బాధ్యత పౌరులుగా మనపై ఉందన్నారు. అలాంటి లౌకిక శక్తుల ఇండియా కూటమిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గీత, నాయకులు నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

బిజెపిని ఓడిద్దాం.. సామాజిక న్యాయాన్ని గెలిపిద్దాం



నవతెలంగాణ-నిజాంపేట్

సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలిపించాలని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.మల్లేశం మాట్లాడుతూ దేశంలో బిజెపిని ఓడించాలని సామాజిక న్యాయాన్ని గెలిపించాలని కోరారు. బిజెపి మతం పేరుతో దేవుని పేరుతో ఓటర్లను మోసం చేస్తుందని అన్నారు. ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ వారికి అప్పనంగా అమ్మేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వానికి దేశాన్ని పాలించే దమ్ము లేకనే విమానాశ్రయాన్ని రైల్వే సంస్థను బిఎస్ఎన్ఎల్ ను పోస్టర్ సంస్థను అమ్మేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే దేశ సంపదను కాపాడుకోవాలంటే సామాజిక న్యాయానికి కట్టుబడి ఉండాలని అన్నారు. బిజేపీ చేస్తున్న మోసాలను గమనించి ఆ పార్టీ అభ్యర్థులను ఓడించాలని ఇండియా కూటమి బలపరచడం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నీలం మధు గెలిపించాలని మల్లేశం కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నీలం బాబు, నాయకులు దండు సురేందర్, నర్సింలు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఓడించకుంటే 'ఉపాధి' నిర్వీర్యమే..

నవతెలంగాణ-హవేలిఘనపూర్

కేంద్రంలో బీజేపీని మూడోసారి ఓడించకుంటే జాతీయ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఉందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక మెదక్ జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వరూప అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల నుండి అబద్ధాల మాటలతో కాలయాపన చేసిందని అన్నారు. దేశంలోని ప్రజలను రాముని పేరుతో మోసం చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి ప్రతి సంవత్సరం బడ్జెట్ తగ్గిస్తూ ఈ సంవత్సరం 82 వేల కోట్లు కేటాయించిందని అన్నారు. 20 వేల కోట్లు పాత బకాయిలు ఉందని, ఉపాధి కూలీలను ఉపాధి పథకంలో



పనిచేయకుండా రోజు ఫోటో విధానాన్ని డ్రోన్ కెమెరా ద్వారా తీయాలని ప్రభుత్వం నిర్ణయం చేసిందని అన్నారు.ఈ కార్యక్ర మంలో నాయకులు రాజయ్య, బాబు, శ్యామల, శీను, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

లారీల కొరత తీర్చాలని రైతుల ధర్నా

నవతెలంగాణ-కొల్చారం



ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని మిల్లులకు తరలించేందుకు అవసరమైన మేర లారీలు ఏర్పాటు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం మండలంలోని సంగాయిపేట గ్రామానికి చెందిన రైతులు మెదక్- సంగారెడ్డి ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. చాలాసేపు ధర్నా నిర్వహించడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో కాంటా వేసిన ధాన్యాన్ని తరలించేందుకు లారీలు రాకపోవడంతో ధాన్యం నిల్వలు పెరిగిపోతున్నాయని, అకాల వర్షాలు పడితే ధాన్యం తడిసి తాము నష్టపోయే ప్రమాదం ఉన్నదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. లారీల కొరత కారణంగా గత వారం రోజులుగా కొనుగోలు కేంద్రాల్లోనే రాత్రింబవళ్లు పడిగాపులు కాస్తున్నామని చెప్పారు. పౌరసరఫరాల శాఖ డీఎం వచ్చేంత వరకు ఇక్కడి నుంచి కదిలేదే లేదన్నారు. విషయం తెలుసుకున్న కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్ ధర్నా స్థలానికి చేరుకుని ఎక్కడి వారిని అక్కడికి పంపించే ప్రయత్నం చేశారు. రైతులు ససేమిరా అనడంతో లారీల కొరత సాధ్యమైనంత వరకు తీర్చాలని ఎస్సై.. పౌరసరఫరాల శాఖ డీఎం తో ఫోన్‌లో మాట్లాడి హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు.

నిజాంపేట మండలంలో వర్షం

నవతెలంగాణ-నిజాంపేట

మండలంలో ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. చల్లటి గాలులతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మొన్నటి వరకు వేడి గాలులతో సతమతమైన ప్రజలు ఒక్కసారిగా వాతావరణం చల్లబడటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



రాహుల్ గాంధీ బహిరంగ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-నర్సాపూర్

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈనెల 9వ తేదీన కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ నర్సాపూర్ లో నిర్వహించబోయే బారి బహిరంగ సభలో పాల్గొనబోతున్నట్టు ఏఐసీసీ సభ్యులు , కేరళ ఎంపీ కే సురేష్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి లతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు కే సురేష్ మాట్లాడుతూ ఈ బహిరంగ సభ నాలుగు గంటలకు ఉంటుందని ఈ బహిరంగ సభకు మెదక్ పార్లమెంటు పరిధిలోని ఆయా నియోజకవర్గాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ముందుగా మూడు గంటల వరకు సభా స్థలానికి చేరుకోవాలని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, కాంగ్రెస్ నియోజ కవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి లు మాట్లాడుతూ ఈ ఎన్నికలు ధనవంతుడికి , పేదోడికి జరుగుతున్న ఎన్నికలని అన్నారు. పేద కుటుంబానికి చెందిన బీసీ బిడ్డ నీలం మధు పోటీ చేస్తున్నందున ప్రజలు ఆశీర్వదించాలన్నారు. నర్సాపూర్ నియోజకవర్గం నుంచి నీలం మదుకు అత్యధిక మెజార్టీ అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుహాసిని రెడ్డి, ధర్మపురి సంజయ్, బాలకిషన్, హంసి బాయ్, మల్లేశం, శ్రీనివాస్ గుప్తా, హబీబ్ ఖాన్, మణిదీప్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌తోనే గ్రామాల భివృద్ధి

నవతెలంగాణ-పాపన్నపేట

బీఆర్ఎస్ పాలనలోని గ్రామాలు అభివృద్ధి జరిగాయని మాజీ సర్పంచ్ కుమ్మరి జగన్నాథం అన్నారు. ఎన్నికల్లో భాగంగా మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ని గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు సాయిరి రామకృష్ణ, ఏడు పాయల దేవస్థానం డైరెక్టర్ దోడ్ల మనోహర్. రైతు సమన్వయ అధ్యక్షులు కుర్మా యాదగిరి, మాజీ వార్డ్ సభ్యులు భూమేష్, శేఖర్ గౌడ్, గడ్డం రాజు, నారగౌడ్,బోయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాల పురిటి గడ్డపై గులాబీ జెండాను ఎగరవేయాలి

- బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్



నవతెలంగాణ-మిరుదొడ్డి

ఉద్యమాల పురిటి గడ్డపై గులాబీ జెండాను ఎగరవేయాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట-భూంపల్లి మండల పరిధిలోని మోతే గ్రామంలోని ఉపాధి హామీ ప్రదేశంలో కూలీలకు నమూనా బ్యాలెట్‌తో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. బీఆర్ఎస్ హయాంలో కొనసాగిన సంక్షేమ పథకాలను కొనసాగించడం లేదన్నారు. బీజేపీ అభ్యర్థి ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, రవి, రమేష్, బుచ్చులు, గుంటి రమేష్, లింగం, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

10న సిద్దిపేటలో కేసీఆర్ సభ



నవతెలంగాణ-సిద్దిపేట

పార్లమెంట్ ఎన్నికల్లో సందర్భంగా కేసీఆర్ నిర్వహించిన బస్సు యాత్ర ఈనెల 10న మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం సిద్దిపేటలో ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మద్దతుగా బహిరంగ సభను నిర్వహించనున్నారు. మంగళవారం సభకు సంబంధించిన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే హరీశ్ రావు పరిశీలించారు. ఆరోజు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సభ లేదా రోడ్ షో నిర్వహించనున్నట్టు బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, నాయకులు రాజనర్సు, సంపత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నాయకం లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

గడిల పాలన కాదు.. కాంగ్రెస్ పాలన చూడండి

- మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు
- ములుగు నుంచి వర్గల్ వరకు.. భారీ ర్యాలీ, రోడ్ షో
- ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-మర్కుక్/ములుగు

గతంలో గడీల పాలనను చూశారని, ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనను చూడండి అని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. గజ్వేల్ నియోజకవర్గం ములుగు, వర్గల్ మండలాల్లో మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు, సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జి తూముకుంట నర్సారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ములుగు నుంచి వర్గల్ మండలానికి చేరుకున్న నీలం మధు ప్రచారానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అలాగే మండలం కేంద్రంలోని పలు సెంటర్ల మీదుగా బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వర్గల్ కార్నర్ మీటింగ్‌లో నీలం మధు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో స్వేచ్ఛ లేకుండా పోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు. ఈ దేశంలో పేదల కోసం ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. గత పాలకులు ఈ పదేండ్లలో కనీసం భూములు, రేషన్ కార్డులైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. బీజేపీ అదానీ, అంబానీల కోసం పనిచేస్తుందని విమర్శించారు. దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రాగానే యువతకు లక్షలాది ఉద్యోగాలు ఇస్తుందని చెప్పారు. తనను ఎంపీ అభ్యర్థిగా గెలిపిస్తే మెదక్ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ.. బీసీ సామాజిక తరగతికి చెందిన యువనేత నీలం మధును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడిన కార్యకర్తలకు భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ ఇన్‌చార్జి సురేందర్ ముదిరాజ్, నాయకులు అంక్షా, రాజశేఖర్ రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, భూమన్న, ప్రభు, ప్రదీప్, సందీప్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



విద్యుత్ ఉద్యోగుల గుండెల్లో నిలిచిన వ్యక్తి.. కిరణ్ కుమార్

- టీఎస్‌యూఈఈయూ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు కె. ఈశ్వర్ రావు
- ఉద్యమ నేత కామ్రేడ్ కిరణ్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-సిద్దిపేట

విద్యుత్ రంగంలోని ఉద్యోగుల కోసం కామ్రేడ్ కిరణ్ అనేక పోరాటాలు నిర్వహించి, విజయాలు సాధించి, ఉద్యోగుల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచారని తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌యూఈఈయూ-సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు కె. ఈశ్వర్ రావు అన్నారు. ఉద్యమ నేత కామ్రేడ్ కిరణ్ కుమార్ 5వ వర్ధంతి సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ అధ్యక్షతన కార్మిక కర్షక భవనంలో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభో.. ఆయన చిత్రపటానికి గౌరవాధ్యక్షులు వి. కుమారచారి, రాష్ట్ర అధ్యక్షులు కె. ఈశ్వర్ రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నలువాల స్వామి, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.మధు, జిల్లా కార్యదర్శి గోపాల స్వామి, ఎస్‌పీడీసీఎల్ కంపెనీ అధ్యక్షులు చంద్రారెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ రావు మాట్లాడుతూ.. 1998లో కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలన్న పోరాటంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. 2004-05లో ప్రతి సబ్ స్టేషన్‌ను కిరణ్ పర్యటించి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను క్షుణ్ణంగా తెలుసుకున్నారని తెలిపారు. 2006 నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత వాటిని కాంట్రాక్ట్ కార్మికులతో భర్తీ చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారని అన్నారు. ఆయన పోరాట ఫలితంగా 7114 మంది రెగ్యులర్ నోటిఫికేషన్ సాధించారని తెలిపారు. యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నలువాల స్వామి మాట్లాడుతూ.. కాంట్రాక్ట్ కార్మికులను 13 కార్మిక సంఘాలను కలుపుకొని టీఈటీఏఎఫ్‌గా ఏర్పాటు చేసి 23,000 మంది కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తింపు పొందే వరకు పోరాటం చేశారని అన్నారు. అలాగే పీస్ రేట్ కార్మికులను, అన్ మ్యానెడ్ కార్మికులను కూడా రెగ్యులర్ చేయాలని పోరాటం చేసే క్రమంలో మన నుండి దూరమయ్యారని గుర్తుచేశారు. యూనియన్ గౌరవాధ్యక్షులు వి.కుమార చారి మాట్లాడుతూ.. సీఐటీయూ చేసిన పలు కీలక పోరాటాల్లో ముందుండి కార్మిక వర్గ ఐక్య కార్యాచరణలో కిరణ్ పాల్గొన్నారని తెలిపారు. సామాజిక సమస్యలపై, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం తన జీవితాన్ని త్యాగం చేశారని అన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకు వెళ్లాల్సిన అవసరం మన ముందు ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అశోక్, కైలాసం, నాగేందర్ రెడ్డి, రవి, పర్శరాములు, భూపతి, శ్రీనివాస్, హరీష్, గిరి గౌడ్, స్వామి, చంద్రం, శ్రవణ్ రెడ్డి, విజయ్ పాల్గొన్నారు.



కొమ్మూరి డబ్బు రాజకీయాలను ప్రజలు తిప్పి కొట్టాలి

- కొమ్మూరిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చేర్యాల పట్టణ కేంద్రంలోని తన ఇంటిని కేంద్రంగా చేసుకొని బూత్ కమిటీ సమావేశం పేరుతో ప్రతి బూత్‌కు రూ.50 వేల చొప్పున పంపిణీ చేస్తూ ప్రజాస్వామ్య యుతంగా సాగాల్సిన ఎన్నికలను అవినీతిమయం చేస్తున్నారని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఆరోపించారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ పట్టణ కార్యదర్శి రాళ్లబండి నాగరాజు అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. డబ్బు రాజకీయాలకు తెరలేపుతున్న ప్రతాప్ రెడ్డి వైఖరిని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని కోరారు. ఎన్నికల కమిషన్, పోలీసు యంత్రాంగం ఆయనపై చర్యలు తీసుకొని, అతని ఇంటిని సోదా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యయుతంగా, అవినీతిరహితంగా సజావుగా సాగే ఎన్నికలను బూత్ కమిటీ సభ్యుల సమావేశం పేరుతో డబ్బులు, మందు పంపిణీ చేపట్టి ఎన్నికలను కలుషితం చేయాలని చూస్తున్నారన్నారు. దీనిపై ఎన్నికల కమిషన్ విచారణ జరిపి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, ముస్త్యాల ప్రభాకర్, బోయిని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ నుండి భారీ మెజార్టీ సాధించాలి

- గజ్వేల్ కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

పార్లమెంటు ఎన్నికల్లో గజ్వేల్ అసెంబ్లీ నుండి కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు భారీ మెజార్టీ తీసుకురావాలని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గజ్వేల్ మండలం బెజ్జుగామ గ్రామంలో మండల పార్టీ నాయకులు శివారెడ్డి ఆధ్వర్యంలో ఇతర పార్టీల నుంచి పలువురు కార్యకర్తలు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ.. మే 13న జరిగే పార్లమెంటు ఎన్నికలను కార్యకర్తలు, మండల, గ్రామ స్థాయిలో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి విస్తృతంగా ప్రచారం నిర్వహించి, భారీ మెజార్టీ తీసుకురావాలని కోరారు. నియోజకవర్గంలోని 175 మండలాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించాలని సూచించారు. వేసవి ఎండలు దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తలు తీసుకుంటూ ఉదయం, సాయంత్రం ప్రచారం చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించాలన్నారు. మెదక్ పార్లమెంటు అభ్యర్థి నీలం మధు గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గం మెజార్టీపై దృష్టి పెట్టారని, కాబట్టి ప్రజలంతా చేతి గుర్తుకు ఓటు వేసేలా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రైతు రుణమాఫీ ఆగస్టు లోపు పూర్తి చేస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటించడంతో రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.

ప్రారంభమైన గోదా రంగనాథ బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ మండల కేంద్రంలోని రంగనాయక స్వామి దేవాలయంలో ప్రతి ఏటా వైశాఖ మాసం శుద్ధ పాడ్యమి పంచమి వరకు నిర్వహించే గోదా రంగనాథుల స్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. సాయంత్రం 6 గం.ల నుంచి సాయం ఆరాధన, వేద విన్నపం, స్వాములచే ఆళ్వార్ దివ్య ప్రబంధ సేవాకాలం ప్రారంభం, అనంతరం స్వామికి ఆరగింపు తీర్థప్రసాద గోష్టి మొదలగు పూజా కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు. మునుపెన్నడూ లేని విధంగా ఆలయ కమిటీ ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు మాధవశర్మ, శాశ్వత సభ్యులు గుండ శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి రాజన్నగారి సుధాకర్ రెడ్డి, కోశాధికారులు పెద్ద కరుణాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, సభ్యులు తాజా మాజీ సర్పంచ్ భాస్కర్, పురోహితులు, భక్తులు తదితరులున్నారు.



కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకే సీపీఐ(ఎం) మద్దతు

- ఇండియా వేదిక భాగస్వాములైన కాంగ్రెస్‌కు ఓటేయండి
- సీపీఐ(ఎం) మండల కమిటీ పిలుపు



నవతెలంగాణ-కొండపాక

మతోన్మాద బీజేపీని ఓడించేందుకు.. ఇండియా కూటమిలో భాగమైన కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు తమ మద్దతు అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అమ్ముల బాల్ నర్సయ్య అన్నారు. మంగళవారం వెలికట్ట గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలు ఎక్కడుంటే సీపీఐ(ఎం) అక్కడ ఉంటుందని తెలిపారు. పదేండ్ల మోడీ పాలన ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైందని, ఎమర్జెన్సీని మించిన నియంతృత్వ పోకడలకు పోతుందని విమర్శించారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలయిన ప్రజాస్వామ్యం, లౌకిక విలువల మీద దాడి చేస్తున్నదని అన్నారు. మత ప్రాతిపదికన ప్రజల మధ్య విభజన సృష్టిస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నదని ఆరోపించారు. ఈసారి మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దుచేసి మతరాజ్యం స్థాపించాలని ప్రయత్నిస్తున్నదని తెలిపారు. ఈ చర్యలు ప్రజల శాంతియుత సహ జీవనానికి, దేశ సమైక్యతకు, శ్రామికుల ఐక్యతకు ప్రమాదకరమని, అందుకే ఈ ఎన్నికల్లో బీజేపీని గద్దెదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మూడోజు కనకాచారి, కొమురవెల్లి కనకయ్య, తాటోజు రవీంద్ర చారి, దొమ్మటరోడ్డ బెల్లమయ్య, అమ్ముల పరశురాములు, అమ్ముల కనకయ్య, సీఐటీయూ మండల అధ్యక్షులు బర్మ కొమురయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలోనే కరువు, కరెంట్ కష్టాలు

- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలి
- బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు నవీన్ గౌడ్

నవతెలంగాణ- రాయపోల్



కాంగ్రెస్ పాలనలో కరువు కరెంట్ కష్టాలే తప్ప చేసిందేమీ లేదని బీఆర్ఎస్ యువజన విభాగం నాయకులు నవీన్ గౌడ్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే ప్రభుత్వాన్ని ప్రశ్నించి సేవ చేస్తారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు అరగోస పడుతున్నారని, 420 హామీలు, ఆరు గ్యారంటీలంటూ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని అన్నారు. ఏ ఒక్క హామీని కానీ ఏ ఒక్క గ్యారంటీని కానీ పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి తాను సీఎంనన్న సంగతి మర్చిపోయి బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారన్నారు. కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని తిట్టడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఇప్పటి వరకు రైతు బంధులేదని, 24 గంటల కరెంటు లేదని, పంట పొలాలు ఎండిపోతున్నా ప్రాజెక్టుల నుంచి నీళ్లు విడుదల చేయడం లేదని ఆరోపించారు. రాష్ట్రానికి కేసీఆర్ మాత్రమే రక్షకుడని, వెంకట్రామిరెడ్డికి ఉమ్మడి మెదక్ జిల్లాతో ఎంతో అనుబంధం ఉందని, సొంత నిధులతో రూ.100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటుచేసి ప్రజలకు సేవ చేస్తానని చెబుతున్నారని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా ఉండి ప్రజాసేవ చేయడానికి ఉన్నతమైన కలెక్టర్ పదవిని వదిలి రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి వెంకట్రామిరెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగరబోయిన కనకయ్య, ఇప్ప ప్రభాకర్, కుమ్మరి రాజు, గడ్డమీది భాస్కర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ చట్టం తెచ్చిన కాంగ్రెస్‌ను గెలిపించాలి

- యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్



నవతెలంగాణ-మద్దూరు

పేద ప్రజల కోసం ఉపాధి హామీ చట్టం తెచ్చిన కాంగ్రెస్‌ను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించాలని యూత్ కాంగ్రెస్ జనగామ నియోజకవర్గ అధ్యక్షులు చెట్కూరి కమలాకర్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామంలో డీసీసీ అధ్యక్షుడు నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు ఉపాధి కూలీల వద్దకు వెళ్లి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం తెచ్చిందని తెలిపారు. ఉపాధి హామీ కింద ఎంతోమంది కూలీలకు ఉపాధి దొరుకుతుందని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు రోజుకు రూ.400 కూలి పెంచుతుందని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ ఎంపీ అభ్యర్థులను ఎన్నికల్లో ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధర్, గ్రామ శాఖ అధ్యక్షులు బందరం సాగర్, నాయకులు ఆంజనేయులు, వెంకటేష్, కనకాంబరం, లంబ కోమురయ్య, శ్రీనివాస్, అంగడి సంపత్, సతిరెడ్డి పాల్గొన్నారు.

సాధ్యం కానీ హామీలతో మభ్యపెడుతున్న కాంగ్రెస్

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్



నవతెలంగాణ-చిన్నకోడూరు

కాంగ్రెస్ ప్రభుత్వం సాధ్యం కానీ హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెడుతోందని బీఆర్ఎస్ పార్టీ చిన్నకోడూరు మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ ఆరోపించారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రామంచ గ్రామంలోని ఉపాధి హామీ కూలీలను కలిసి వారితో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తూ, రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బీజేపీకి ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్టు తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పథకాలన్నీ రద్దు చేసినట్టు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ మతం పేరుతో ఓట్లు అడుగుతున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పదేండ్లు అధికారంలో ఉండి తెలంగాణ రాష్ట్రానికి చేసిందేమీ లేదని అన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఎంపీ సీట్లు సాధించే దిశగా ముందుకు సాగుతున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తున్నదని, మెదక్ ఎంపీ సీటుపై బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగర వేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ లక్ష్మీ యాదవ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ఎల్లయ్య, శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

అన్ని దానాల్లోకెల్లా రక్తదానం గొప్పది



నవతెలంగాణ-రాయపోల్

అన్ని దానాలలో కెల్లా రక్తదానం చాల గొప్పదని, ప్రాణాలు కోల్పోయే స్థితి నుంచి ఎంతోమంది ప్రాణాలను రక్షించవచ్చని బీఆర్ఎస్ యువ నాయకులు బ్యాగారి శ్రీకాంత్ అన్నారు. లక్ష్మక్కపల్లి ఆర్వీఎం ఆస్పత్రిలో ఏబీ పాజిటివ్ రక్తం అత్యవసరం ఉందని ఫోన్ ద్వారా వచ్చిన సమాచారానికి స్పందించి వెంటనే ఆస్పత్రికి వెళ్లి శ్రీకాంత్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ ప్రాంతంలోనైనా కులమత బేధాలు లేకుండా ఎవరికైనా సరే అత్యవసర సమయంలో రక్తం అవసరం అనే సమాచారం తెలిస్తే రక్తదానం చేసి ప్రాణాలు కాపాడాలన్నారు. వర్గల్ మండల కేంద్రానికి చెందిన సరితకు శాస్త్ర చికిత్స నిమిత్తం అత్యవసరంగా ఏబీ పాజిటివ్ రక్తం అవసరం ఉందని తెలియగానే వెంటనే ఆస్పత్రికి వెళ్లి రక్తదానం చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. చాలామంది రక్తదానం చేయడం వలన అనారోగ్యానికి గురవుతామని అపోహ పడతారని అన్నారు. వాస్తవానికి రక్తం దానం చేయడం వల్ల మన శరీరంలో ఉండే పాత రక్త కణాలు తొలగిపోయి కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయని వాటి ద్వారా ఉత్సాహంగా ఆరోగ్యంగా ఉంటామన్నారు.

ఆకాల వర్షం.. ఎండ తీవ్రతకు ఉపశమనం..

నవతెలంగాణ-బెజ్జంకి : సూర్యుడు చూపిన ప్రతాపానికి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఎండ తీవ్రతకు ఇండ్లకే పరిమితమయ్యారు. మధ్యాహ్న సమయంలో నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే ప్రధాన రోడ్లు కొద్దిరోజులుగా నిర్మానుష్యమయ్యాయి. కాగా, మంగళవారం ఈదురుగాలులతో కురిసిన తేలికపాటి వర్షంతో ఎండ తీవ్రత నుండి ప్రజలకు కొంతమేర ఉపశమనం కలిగించి ఊరటనిచ్చింది.

ఆకాల వర్షం

- నేల రాలిన మామిడికాయలు
- విరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు





నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసిన ధాన్యం తడిసిపోయింది. ఆరబెట్టిన ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గంట సేపు కురిసిన భారీ వర్షంతో పాటు కొన్ని చోట్ల వడగండ్లు పడ్డాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం ధాటికి నిల్వ ఉంచిన ధాన్యం కొట్టుకపోయిందని, కోసేందుకు సిద్ధంగా ఉన్న వరి పంట నేలకు ఒరిగిందని తెలిపారు. గాలి దుమారంతో తెంపేందుకు సిద్ధంగా ఉన్న మామిడికాయలు నేలరాలాయి. గాలికి చెట్లు విరిగాయి. కూరగాయల పంటలకు కూడా నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. ఉరుములు, మెరుపులతో బలమైన గాలి రావడంతో విద్యుత్ స్తంభాలు విరిగిపడి కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఉదయం నుండి తీవ్రంగా ఎండ ఉండటంతో వర్షం రావొచ్చుని అనుమానంతో ఉన్న నిజంగానే విపరీతంగా గాలి ధాటికి నీడ, నిలువు కోసం రైతులు ఉరుకులు, పరుగులు తీశారు. ఈ విషయంపై రెవెన్యూ, వ్యవసాయ అధికారులను వివరణ కోరగా బుధవారం క్షేత్రస్థాయి పర్యటన చేసి నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని తెలిపారు.

నేడు మండల కేంద్రంలో నీలం మధు రోడ్ షో

- విజయవంతం చేయాలని పిలుపు



నవతెలంగాణ-తొగుట

మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు మండల కేంద్రంలో బుధవారం నిర్వహించే రోడ్ షోను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్క స్వామి, ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మారు మాట్లాడారు. బుధవారం సాయంత్రం 4 గంటలకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్, చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే రోడ్డు షో, కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి కనకయ్య, మాజీ ఎంపీపీ గంట రేణుక రవీందర్, మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి, నాయకులు యెన్నం భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు ఏమి చేయని మోడీ..

- బీసీ సంక్షేమ సంఘం, రైతు ఐక్యత సంఘం నియోజకవర్గం కన్వీనర్ రవీందర్ గౌడ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కేంద్రంలో ఈ పదేండ్ల బీజేపీ పాలనలో మోడీ బీసీ సామాజిక తరగతికి ఏం చేశారో బుధవారం వేములవాడలో జరిగే సభలో చెప్పాలని హుస్నాబాద్ బీసీ సంక్షేమ సంఘం, రైతు ఐక్యత సంఘం నియోజకవర్గం కన్వీనర్ రవీందర్ గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మోడీ బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు పెంచలేదో సమాధానం చెప్పాలన్నారు. బీజేపీ అగ్ర కులాల పార్టీ అని, అందుకోసమే బీసీల మండల్ కమిషన్ నివేదికను తొక్కి పెట్టారని విమర్శించారు. పార్లమెంట్‌లో మెజారిటీ ఉండి కూడా బీసీలకు 50శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా మోసం చేశారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఐదు శాతం ఉన్న అగ్రకులాలకు 10శాతం రిజర్వేషన్లు ఇచ్చారని చెప్పారు. రైతులకు రెట్టింపు ఆదాయం చేస్తామని చెప్పి 2014 అధికారంలోకి వచ్చిన మోడీ వారికి న్యాయం చేశారని అన్నారు.

కాంగ్రెస్ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- పీఏసీఎస్ చైర్మెన్ రాజలింగారెడ్డి



నవతెలంగాణ-మిరుదొడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పీఏసీఎస్ చైర్మెన్ రాజలింగారెడ్డి, ఆ పార్టీ దుబ్బాక నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు భూపాల్ గౌడ్, మండల అధ్యక్షులు రాజేశం తెలిపారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మెన్ రాజలింగారెడ్డి మాట్లాడుతూ.. చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులను అభ్యర్థించారు. ఆరు గ్యారంటీలతో నిరుపేదల ఆర్థిక ప్రగతి దోహదపడుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనకు చేయి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి రాజు, ప్రభాకర్ గౌడ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

- బ్లాక్ నియోజకవర్గ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్



నవతెలంగాణ-మిరుదొడ్డి

నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు వెంకటస్వామి గౌడ్ అన్నారు. మంగళవారం అక్బర్ పేట భూంపల్లి మండలం అక్బర్ పేటలో అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆరు గ్యారంటీలతో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి నీలం మధును అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో నర్సింలు, దుబ్బరాజు, బాలరాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అలయన్స్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాత మార్కెట్ వద్దనున్న హనుమాన్ దేవాలయం వద్ద అన్నదానం నిర్వహించినట్టు జిల్లా గవర్నర్ బాలచంద్రం తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. అలయన్స్ క్లబ్ సభ్యులు ఆత్మ రాములు సహకారంతో అన్నదానం నిర్వహించినట్టు తెలిపారు. నిరుపేదలకు సాయం చేయడంలో, కుల మతాలకతీతంగా తమ క్లబ్ సభ్యులు ముందుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా నిరుపేదలకు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలంలోని పలు గ్రామాలతోపాటు చేర్యాల పట్టణంలో మంగళవారం సాయంత్రం ఒక్కసారిగా కారుమబ్బులు కమ్ముకొని కురిసిన అకాల వడగండ్ల వర్షానికి భారీగా పంట నష్టం జరిగింది. చేర్యాల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఉన్న ధాన్యం వర్షానికి తడిసి ముద్దయింది. కొంత ధాన్యం వర్షం నీటిలో కొట్టుకు పోవడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం తడిసిన ధాన్యంనైనా ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అలాగే మండలంలోని వీరన్నపేట గ్రామంలో గాలి వాన బీభత్సానికి కమ్మకోలు రాజుకు చెందిన ఇంటి పైకప్పు పూర్తిగా ధ్వంసమయ్యింది.

మెదక్ ఎంపీగా వెంకట్రామిరెడ్డిని గెలిపించుకుందాం

• బీఆర్ఎస్ నాయకులు కత్తి కార్తీక గౌడ్



నవతెలంగాణ-దుబ్బాక

మెదక్ ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి పరిపాటి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కత్తి కార్తీక గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పీవీఆర్ ట్రస్టు ద్వారా రూ.100 కోట్లతో పేద, మధ్య తరగతి కుటుంబాలకు వెంకట్రామిరెడ్డి పెద్ద కొడుకు అండగా ఉండి సేవలందిస్తారన్నారు. మంగళవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 12వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితా భూమిరెడ్డి, వార్డు కౌన్సిలర్ బట్టు యాదమ్మ ఎల్లంతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని, ప్రస్తుత కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను వివరిస్తూ ప్రచారాన్ని సాగించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ 12వ వార్డు అధ్యక్షులు తుమ్మ శేఖర్, మాజీ ఏఎంసీ చైర్‌పర్సన్ బండి శ్రీలేఖ రాజు, పలువురు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నీలం మధుకు మద్దతుగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-దుబ్బాక

కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్‌కు మద్దతుగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకట స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం అక్బర్‌పేట, భూంపల్లి మండలంలోని బొప్పాపూర్, చౌదర్‌పల్లి గ్రామాల్లో కాంగ్రెస్ సర్కారు అమలు చేస్తున్న 6 గ్యారంటీలను వివరిస్తూ నీలం మధు ముదిరాజ్‌కు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో మాజీ టెలికాం బోర్డ్ మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, బొప్పాపూర్, చౌదర్‌పల్లి గ్రామాల కాంగ్రెస్ నాయకులు పర్స నర్సింలు, మారి దుబ్బరాజు, గువ్వల బాలరాజు, మారి శ్రీను, వల్లెపు నర్సింలు, పట్నం కిషన్, వల్లెపు స్వామి, బాలయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కి రాజీనామా చేసిన మాజీ ఎంపీటీసీ



నవతెలంగాణ-సిద్దిపేట

చిన్నకోడూరు మండల ఇబ్రహీంనగర్ మాజీ ఎంపీటీసీ ఎద్దు శ్రీనివాస్.. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి వేణుగోపాల్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు జవాజి కృష్ణ గౌడ్, అల్లీపూర్ గ్రామానికి చెందిన రాకేష్, దేవిరెడ్డి, బాలయ్య, సాగర్ బీజేపీలో చేరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చిన్నకోడూరు మండల ఉపాధ్యక్షులు సలేంద్ర సంపత్, సందీప్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మాజీపేటలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ -దుబ్బాక

పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 9వ వార్డులో బీఆర్ఎస్ శ్రేణులు మంగళవారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు వార్డు కౌన్సిలర్ బత్తుల స్వామి ఆధ్వర్యంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ సర్కార్‌లోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని, కాంగ్రెస్, బీజేపీతో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. వెంకట్రామిరెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-గజ్వేల్

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధుకు ఓటు వేసి గెలిపించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు సర్దార్ ఖాన్, మాట్లాడుతూ.. ప్రజల అపూర్వ స్పందన వస్తుందని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఒకటేనని, ఆ రెండు పార్టీలకు ఓట్లు వేయవద్దని తెలిపారు. ఆరు గ్యారంటీలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిల్ సభ్యులు సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, నక్క రేగొండ, నక్క రాములు గౌడ్, మామిడి కృష్ణ, నాగరాజు గౌడ్, సబ్బని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయ్యండి

• బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి తనయుడు భరద్వాజ్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

ఎమ్మెల్యే హరీశ్ రావు, అప్పటి జిల్లా కలెక్టర్, ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి కృషి ఫలితంగా సిద్దిపేట జిల్లా అభివృద్ధి చెందిందని వెంకట్రామిరెడ్డి తనయుడు భరద్వాజ్ రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని కమాన్ వద్ద నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయని అన్నారు. పేదలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను ఎన్నో తీసుకొచ్చారని తెలిపారు. మరింత అభివృద్ధి కోసం బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ పోటీచేసిన గడ్డ నుంచి అవకాశం రావడం అదృష్టం

• కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్



నవతెలంగాణ-వర్గల్

ఇందిరా గాంధీ పోటీచేసిన గడ్డ నుంచి తనకు అవకాశం రావడం అదృష్టమని మెదక్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు తెలిపారు. వర్గల్ మండలంలోని రాజీవ్ రహదారి నుంచి భారీ బైక్ ర్యాలీతో కాంగ్రెస్ శ్రేణులు మండల కేంద్రానికి చేరుకున్నారు. వర్గల్ లో అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో నీలం మధు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం తక్కువ కాలంలోనే ఆరు గ్యారంటీలను అమలుచేస్తుందని అన్నారు. తమ ఇంటి బిడ్డగా తనను గుర్తించి అందరూ ఓటు వేసి గెలిపించాలని కోరారు. గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ.. పేద ఇంటి నుండి వచ్చిన బీసీ బిడ్డ అయిన నీలం మధుకు అవకాశం కల్పించాలని, ప్రజలందరూ ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. వారి వెంట వర్గల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సందీప్ రెడ్డి, సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షులు ఆంక్ష రెడ్డి, రంగారెడ్డి మాజీ కార్పొరేషన్ చైర్మెన్ భూమిరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మోహన్, రాజశేఖర్ రెడ్డి, ప్రభుదాస్ గౌడ్, ముత్యాలు, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణా తరగతులు

• యువకుడు పట్నం రమేశ్ ప్రయత్నం
• సద్వినియోగం చేసుకోవాలని సూచన



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రానికి చెందిన యువకుడు పట్నం రమేశ్ గొప్ప సంకల్పంతో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణా తరగతుల నిర్వహణకు శ్రీకారం చుట్టారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల తరగతి గదిలో అధికారుల అనుమతులు తీసుకుని కొద్దిమంది విద్యార్థులతో శిక్షణా తరగతులను ప్రారంభించారు. భవిష్యత్తులో విద్యార్థులు రాణించేందుకు ఇంగ్లీషుభాష ప్రాధాన్యత సంతరించుకుందని, ఈ ఉచిత శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని రమేశ్ కోరారు. తన జ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలనే గొప్ప సంకల్పంతో వేసవి సెలవు రోజుల్లో ఉచిత స్పోకెన్ ఇంగ్లీషు తరగతులను ఏర్పాటుచేయడం ఆనందనయమని మండల కేంద్రంలో పలువురు అభినందించారు.

బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోరుతూ ప్రచారం



నవతెలంగాణ-చేర్యాల

భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామానికి అనేక సంక్షేమ పథకాలు వచ్చాయని అన్నారు. ప్రచారంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రం, ఎంపీటీసీ బాలరాజు, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మయ్య, కుమార్, రవి, నరేష్, రాజబాబు, వినోద్, నర్సింహారెడ్డి, శ్రీను, హరికృష్ణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను ఎంపీగా గెలిపించాలి

• రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్



నవతెలంగాణ-మద్దూరు

నిత్యం ప్రజా జీవితంలో ఉండే సీపీఐ(ఎం) అభ్యర్థిని ఎంపీగా గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పాలడుగు సుధాకర్ కోరారు. భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ సీపీఐ(ఎం) మద్దూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని వల్లంపట్ల, వంగపల్లి, రెబర్తి, బైరాన్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనునిత్యం పేద ప్రజల కోసం, కార్మికుల కోసం, సబ్బండ వర్గాల కోసం పోరాటం చేసే వ్యక్తి జహంగీర్‌ను ఎంపీగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ళబండి శశిధర్, మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్, తాటికొండ రవి, గుడ్ల రమేష్, కెంగర్ల సత్తయ్య, రాజయ్య, శీను, మల్లయ్య, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ జరగాలంటే బీఆర్ఎస్‌కి ఓటేయ్యాలి

• మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ



నవతెలంగాణ-సిద్దిపేట

అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పిన బీజేపీ.. ఇప్పటివరకు అది చేపట్టకుండా రిజర్వేషన్లను తొలగిస్తామంటున్నారని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. కేవలం ఎన్నికల్లో ఓటువేసే యంత్రాలుగా చూస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులకు మాదిగల ఓట్లను అడిగే నైతిక హక్కు లేదని తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మాదిగలకు ఎంపీ టికెట్ కేటాయించకుండా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా తమ శక్తి ఎంటో చూపించాలన్నారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా ఉన్న బీఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని మాదిగ, మాదిగ ఉపకులాలను కోరారు. బీఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాశపాక రాజేందర్ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ఎల్లమ్, నాయకులు దేవులపల్లి రాజేందర్ మాదిగ, కట్కూరి పరిసరాలు మాదిగ, గడ్డం వెంకటేష్ మాదిగ, గుడి కందుల ఎల్లం, చెప్యాల దుర్గయ్య మాదిగ, గాజుల రవి, బుర్ర పోశయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో కారు ప్రచార జోరు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచార జోరు కొనసాగుతోంది. మంగళవారం మండలకేంద్రమైన మర్కుక్ గ్రామంతో పాటు వరదరాజ్‌పూర్, దామరకుంట గ్రామాల్లో ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మండలాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాంగ్రెస్, బీజేపీ.. ప్రజలను మోసం చేస్తున్నాయని, వారి మోసపూరిత హామీలకు పడిపోకుండా ఉండాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేండ్లలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలే తప్ప కొత్త పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. ప్రతి పంటకు రూ.500 బోనస్, రైతు కూలీలకు రూ.12వేల సాయం అందిస్తామని చెప్పి ఇప్పటి వరకు అమలు చేయలేదని ఆరోపించారు. కేసీఆర్ బస్సు యాత్ర ఫలితంగా ప్రభుత్వంలో చలనం వచ్చి చివరితడికి నీటిని విడుదల చేసిందని అన్నారు. ఆగస్టులో రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ నాయకులు అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, మంత్రం నర్సింలు, మహేష్, రామకృష్ణారెడ్డి, మ్యాకల కనకయ్య, సంతోష్ రెడ్డి, రాందాస్ గౌడ్, కరుణాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మాధవరెడ్డి, గోపాల్ రెడ్డి, అనిల్, రాజు, శ్రీకాంత్, గ్రామ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆకాల వర్షం.. రైతన్నకు అపార నష్టం..

• కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరిధాన్యం



నవతెలంగాణ-బెజ్జంకి

ఆరుగాలం కష్టపడిన రైతులు ఆ కాలంగా కురిసిన వర్షం వల్ల ఆగమాగమయ్యారు. కోతకు వచ్చిన వరిపంటలను కోసి వరిధాన్యాన్ని విక్రయించడానికి కొద్ది రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించారు. కాగా, మంగళవారం మండలంలో కురిసిన అకాల వర్షం వల్ల మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోని వరిధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర అందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ధాన్యం తడిసిపోయిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆకాల వర్షం వల్ల తడిసిన వరిధాన్యాన్ని ఎలాంటి అంక్షలు లేకుండా కేంద్రం నిర్వాహకులు మద్దతు ధరపై కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు త్వరితగతిన కొనుగోళ్లు చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయం

• గట్ల మల్యాలలో వివిధ పార్టీల నుంచి 24 మంది కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-నంగునూరు

పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ లోక్‌సభ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని టీపీసీసీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. మంగళవారం నంగునూరు మండలం గట్లమాల్యాల గ్రామంలో దేవులపల్లి యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నుండి 24 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు విజయం తథ్యమని, అందుకోసం ప్రతి ఒక్క కార్యకర్తా కష్టపడాలని కోరారు. ప్రజలు బీఆర్ఎస్, బీజేపీని నమ్మే పరిస్థితిల్లో లేరని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి వచ్చే ఆదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు సీఎం రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ పదేండ్ల పాలనలో అంతా అవినీతి తప్పా అభివృద్ధి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుసుంబ రాజేశం, మాటూరి మల్లేశం గౌడ్, పుల్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసపూరిత హామీలు ప్రజలు నమ్మొద్దు

• మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి



నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలు నమ్మి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారని, ఇప్పుడూ వారి హామీలతో మరోసారి మోసపోకుండా ఎంపీ ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి కోరారు. ఈ సందర్భంగా దూల్మిట్ట మండలంలోని కూటిగల్, బెక్కల్, తోర్నాల, రెడ్యా నాయక్ తండ, బైరాన్‌పల్లి, మద్దూరు మండలంలోని లద్నూర్, గ్రామాల్లో భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కి అవి అమలు చేయడం లేదని అన్నారు. భువనగిరి ఎంపీగా క్యామ మల్లేశంను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, ఎంపీటీసీలు నందానబోయిన నర్సింలు, గుజ్జుక సమ్మయ్య వైస్ చైర్మెన్ ఇరి రాజిరెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ మండల అధ్యక్షులు వంగా భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచులు దోమ బాలమణి బాలకృష్ణ, తాళ్లపల్లి రాజమ్మ, నాయకులు తాళ్లపల్లి బిక్షపతి గౌడ్, నల్లగొప్పుల రాములు పాల్గొన్నారు.

రెండో వార్డులో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మున్సిపల్ రెండో వార్డులో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ ఇంటింటి ప్రచారం చేపట్టారు. బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాల శాంతవ్వ, కేడం సరోజన, భోజ కవిత, రొడ్డ శారద, బోజు రాధిక, చిన్న రాజవ్వ, పెద్ద రాజవ్వ, గడ్డం కనుకయ్య, పెద్దపెల్లి మంజుల బోజు రమ్య, బోజు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలు విస్మరించిన..

• కాంగ్రెస్ బీజేపీకి ఓటుతో సమాధానం చెప్పాలి
• మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా సీనియర్ నాయకులు పండారి రవీందర్ రావు ఆధ్వర్యంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ మాదాసు శ్రీనివాస్, జడ్పీటీసీ పంగ మల్లేశం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ.. గతంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉన్నప్పుడు రాష్ట్రంలో ఉన్న రోడ్లు, వసతులు, కరెంటు, రైతు పథకాలు మన పక్క రాష్ట్రలలో కూడా లేవని గుర్తు చేశారు. ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వ పథకాలను కాపీ కొట్టి వివిధ రాష్ట్రాల్లో అమలు చేస్తుందని తెలిపారు. దీన్ని బట్టి ప్రజల మీద కేసీఆర్‌కు ఉన్న ప్రేమ, చిత్తశుద్ధి తెలుస్తోందని అన్నారు. రైతు బంధు పేరుతో రైతు అవసరాలు తీర్చిన మహా నాయకుడు మన కేసీఆర్ అని తెలిపారు. రైతు చనిపోతే గతంలో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వాలు ఇవ్వలేదని, తెలంగాణ వచ్చాక రూ.5లక్షలు రైతు బీమా బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బీమా ఊసే ఎత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల హామీ కాకపోయినా మిషన్ భగీరథను మూడేండ్లలో పూర్తిచేసి మరీ అమలు చేసిన దమ్మున్న నాయకులు కేసీఆర్ అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత వల్ల గ్రామాల్లో మళ్లీ నీటి, కరెంట్ కష్టాలు మొదలయ్యాయని అన్నారు. కేంద్రంలో బీజేపీ చేస్తున్న అరాచక పాలనకు చరమగీతం పాడాలని తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి ఊతమిచ్చి రాష్ట్ర సాధనకు కారణమైన బీఆర్ఎస్ పార్టీకి ఓటు చేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణ గౌడ్, మండల సమన్వయ సభ్యులు మద్దూరి శ్రీనివాస్ రెడ్డి, మద్ది రాజిరెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, రఘుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎంపీటీసీలు అశోక్, ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, వెను మనోహర్ రావు, మాజీ డైరెక్టర్లు కె. నర్సింలు, భాస్కర్, అహ్మద్, అశోక్ రావు, మధుసూదన్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్, పంగ మోహన్ బాబు, వెంకటేష్ యాదవ్, వడ్ల నరేశ్, గాలేంఖ శ్రీను, ప్రవీణ్, జీత్తు, సింగర్ ఎల్లం పాల్గొన్నారు.

కెప్టెన్ శిక్షణ పూర్తి చేసుకున్న ఎన్‌సీసీ అధికారి డాక్టర్ భవాని

• పట్టుదలతో పనిచేస్తే ప్రతిఫలం వస్తుంది.
• గజ్వేల్ ప్రభుత్వ లెక్చరర్.. కెప్టెన్‌గా పదోన్నతి
• ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాస రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

పట్టుదలతో పని చేస్తే సాగించలేనిది లేదని భౌతిక శాస్త్రం లెక్చరర్ డాక్టర్ భవాని నిరూపించారని ప్రభుత్వ కాలేజీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీనివాస రెడ్డి అన్నారు. కళాశాలలో ఎన్‌సీసీ అధికారిగా, కళాశాల లెక్చరర్‌గా పనిచేస్తున్న భవాని.. కెప్టెన్ శిక్షణ పూర్తి చేసుకొని కెప్టెన్‌గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సభలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర సముదాయంలో ఎన్‌సీసీ ఆఫీసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ భవాని తన ఆర్మీ ర్యాంక్ లెఫ్టినెంట్ నుంచి పదోన్నతి పొంది కెప్టెన్ శిక్షణని పూర్తి చేసుకున్నట్టు తెలిపారు. భవాని మాట్లాడుతూ.. 2014లో తాను లెఫ్టినెంట్ శిక్షణను పూర్తి చేసుకున్నట్టు చెప్పారు. దాదాపు పదేండ్ల తర్వాత ఏప్రిల్ 15 నుంచి మే 5 తేదీ వరకు ఇరవై రోజులపాటు మధ్యప్రదేశ్ గ్వాలియర్ పట్టణంలోని ఎన్‌సీసీ ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో కెప్టెన్ శిక్షణను పూర్తి చేసున్నట్టు తెలిపారు. ఈ శిక్షణలో తాను యోగా, కవాతు, ఫైరింగ్, మ్యాప్ రీడింగ్ వంటి అంశాలపై తర్ఫీదు పొందిన ట్టు వివరించారు. అంతే కాకుండా తాను ఈ పదోన్నతి శిక్షణని పూర్తి చేసుకోవడానికి సహకరించిన కళాశాల బృం దానికి, సంగారెడ్డి బటాలియన్ అధికారులకి, తన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

నెల రోజుల్లో 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేస్తాం

• మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



నవతెలంగాణ-తొగుట

ఎంపీగా గెలిచిన 30 రోజుల్లో రూ.100 కోట్లతో పీవీఆర్ ట్రస్టు ఏర్పాటు చేసి యువతకు అండగా నిలుస్తామని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. మంగళవారం మెదక్ పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా ఎంపీ అభ్యర్థి పి. వెంకట్రామిరెడ్డికి మద్దతుగా లింగం పేటలో ఉపాధి హామీ పనుల వద్ద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ట్రస్టు ఏర్పాటు ద్వారా 7 నియోజక వర్గాల్లో కోచింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి నిరుపేద యువతీ, యువకులకు కోచింగ్ ఇప్పించే విధంగా కృషి చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఫంక్షన్ హాల్స్ నిర్మించి నిరు పేదలకు వివాహాలు చేసుకునేందుకు ఉచితంగా విధంగా ఇవ్వనున్నట్టు తెలిపారు. కలెక్టర్‌గా పనిచేసిన వెంకట్రామరెడ్డికి విశేషమైన పరిపాలనా అనుభవం ఉందని, పార్లమెంటులో తెలంగాణ గళం వినిపించడం కోసం ఎంపీగా ఓటు వేసి గెలుపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు అబీద్ హుస్సేన్, జంగిడి భిక్షపతి, నాయకులు మంగ నర్సింలు, గొడుగు ఐలయ్య, మంగ యాదగిరి, శేరుపల్లి స్వామి, లక్ష్మణ్, కె. కర్ణాకర్, ప్రకాష్, రాజు, గణేష్, నర్సింలు, దినేష్, తోయేటి వెంకటేశం, అంకుశం, నాగరాజు, శ్రీకాంత్, భాస్కర్, రాజు, మల్లేశం, లచ్చయ్య, కనకరాజు, నర్సింలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుల నిరంతర పర్యవేక్షణలో..

• విద్యార్థులకు అత్యధిక ఫలితాలు
• తొగుట రాంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గన్న బాలకిషన్



నవతెలంగాణ-తొగుట

అధ్యాపకుల నిరంతర పర్యవేక్షణలో విద్యార్థులు అత్యధిక ఫలితాలు సాధించారని తొగుట రాంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గన్న బాలకిషన్ తెలిపారు. మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ గన్న బాలకిషన్ ప్రెస్‌నోట్ విడుదల చేశారు. ఇంటర్ పరీక్షా ఫలితాల్లో తొగుట రాంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సిద్దిపేట జిల్లాలోనే అత్యధిక ఫలితాలు సాధించారని తెలిపారు. కళాశాల ఏర్పడినప్పటి నుంచి 95 శాతం తక్కువ కాకుండా ఆరు సార్లు, ప్రథమ స్థానం ఏడుసార్లు, జిల్లా సెకండ్ స్థానంలో మార్కులు సాధిస్తూ ప్రతిసారి ప్రభంజనం సృష్టిస్తుందన్నారు. ఇంటర్ ఫలితాల్లో ద్వితీయ సంవత్సరంలో 100శాతం ఫలితాలు సాధించి జిల్లాలోనే ఉత్తమ స్థానంలో నిలిచిందరని తెలిపారు. తొగుట గ్రామానికి చెందిన చిక్కుడు కావ్య ఎంపీసీ 977 మార్కులతో కళాశాలలో అగ్రగామిగా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు ఫలితాల్లో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తున్న విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక బృందం అభినందించారు. నిరంతర అధ్యాపకుల పర్యవేక్షణలో విద్యార్థులు అత్యధిక ఫలితాలు సాధిస్తున్నారని, తల్లిదండ్రుల సహకారం విద్యార్థుల నిరంతర శ్రమ ఈ విజయానికి మూలమని చెప్పారు.

ఇంటింటా తండ్రీ, కొడుకుల ప్రచారం



నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డికి మద్దతుగా తండ్రీకొడుకులైన.. గజ్వేల్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, సిద్దిపేట జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు నేతి చిన్న సంతోష్ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని సామాజిక తరగతులకు కేసీఆర్, హరీశ్ రావు పెద్దపీట వేశారని గుర్తు చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో యూత్ పూర్తిస్థాయిలో కేసీఆర్ వైపే ఉన్నారని అన్నారు. యువతకు ప్రోత్సహించేందుకు గత ప్రభుత్వం అనేక క్రీడలు నిర్వహించిన సంగతి తెలిసిందేనన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలను ఇప్పటివరకు అమలు చేయలేదని, కేవలం బస్సు ప్రయాణికులకే పరిమితమైందని తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో అనేక అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని, నిధులు ఇచ్చి పనులు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్ దుంబాల అరుణ భూపాల్ రెడ్డి 13వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్‌తోనే గ్రామాల అభివృద్ధి చెందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు మంజులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న బీఆర్ఎస్..

• ఇంటింటా ప్రచారం



నవతెలంగాణ-నంగునూరు

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ట్రస్టు ద్వారా అందించబోయే సేవలను వివరిస్తూ నంగునూరు మండలంలో ఇంటింటి ప్రచారం జోరుగా సాగుతోంది. మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఉపాధి హామీ కూలీలతో, వడ్ల కొనుగోలు కేంద్రంలో హమాలీ కార్మికులతో మాట్లాడి తమ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వడ్లకు రూ.500ల బోనస్ ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం రైతులను మోసం చేసిందని తెలిపారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మెన్లు, బీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌లను ఓడించండి

నవతెలంగాణ-చేర్యాల



డబ్బులతో ఓట్లు దండుకునే పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన తరుణం ఆసన్నమైందని సీపీఐ(ఎం) చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో అన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థి గెలుపు కోసం మంగళవారం మండల పరిధిలోని ముస్త్యాల గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల బాగోగుల కోసం పనిచేసే భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి మహమ్మద్ జహంగీర్‌కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచారంలో గుండ్ర రవీందర్, ఎండీ ఏజాస్, కృష్ణమూర్తి, బ్రహ్మయ్య, రాహుల్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కొండపాక



పిడుగుపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కుకునూర్ పల్లి మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. కుకునూర్ పల్లి ఎస్ఐ పి.శ్రీనివాస్ కథనం మేరకు.. మండల కేంద్రానికి చెందిన కుమ్మరి మల్లేశం(33) వ్యవసాయం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాడు. మంగళవారం ఉదయం బర్రెలకు పాల పీతకడం కోసం బావి దగ్గరకి వెళ్లగా అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కురిసిన వాన రావడంతో బావి వద్ద ఉన్న చెట్టుకిందకు వెళ్లి నిల్చున్నాడు. ఈ సమయంలో ప్రమాదవశాత్తు పిడుగు పడడంతో కుమ్మరి మల్లేశం అక్కడిక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

ఆకాల వర్షం.. రైతన్నకు అపార నష్టం..

నవతెలంగాణ-బెజ్జంకి

ఆరుగాలం కష్టపడిన రైతులు ఆ కాలంగా కురిసిన వర్షం వల్ల రైతులు ఆగమాగమయ్యారు. కోతకు వచ్చిన వరిపంటలను కోసి వరిధాన్యాన్ని విక్రయించడానికి కొద్ది రోజుల క్రితం కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించారు. కాగా, మంగళవారం మండలంలో కురిసిన అకాల వర్షం వల్ల మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోని వరిధాన్యం తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ధాన్యం తడిసిపోయిందని రైతులు అగ్రహం వ్యక్తం చేశారు. ఆకాల వర్షం వల్ల తడిసిన వరిధాన్యాన్ని ఎలాంటి అంక్షలు లేకుండా కేంద్రం నిర్వాహకులు మద్ధతు ధరపై కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు త్వరితగతిన కొనుగోళ్ల చేపట్టాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

తనిఖీల్లో రూ.1.82లక్షలు సీజ్

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



లోక్‌సభ ఎన్నికల సందర్భంగా సర్‌ప్రైజ్ వాహనాల తనిఖీల్లో రూ.1.82 లక్షలు సీజ్ చేసినట్టు సిద్దిపేట రూరల్ ఎస్ఐ అపూర్వ రెడ్డి తెలిపారు. మంగళవారం నారాయణ రావుపేట మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లి చౌరస్తా వద్ద ఎస్ఐ అపూర్వ రెడ్డి సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా.. ఓ కారులో ఎలాంటి ఆధారాలు లేకుండా ఈ డబ్బును తీసుకు వెళుతున్నట్టు చెప్పారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ.. రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బులు తీసుకెళ్తే సంబంధిత పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు.

నీలం మధుకు మద్దతుగా ప్రచారం



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక హనుమాన్ నగర్ 18వ వార్డులో కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించినట్టు ఆ పార్టీ జిల్లా నాయకులు సీతా బాలు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించినట్టు తెలిపారు. ప్రభుత్వం ఇస్తానన్న ఆరు గ్యారంటీల్లో ఐదింటిని అమలు చేసిందని, ఆగస్టు 15లోగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ జరుగుతుందని అన్నారు. బీసీ కులానికి చెందిన మధుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండారి నవీన్, రాజురెడ్డి, పరశురాములు, కిషన్, చంద్రం, రాములు, సురేష్, శ్రీకాంత్, అఫ్రోజ్, రాజేష్, రాజు పాల్గొన్నారు.

కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నవతెలంగాణ-మద్దూరు



కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం దూల్మిట్ట మండలంలోని లింగాపూర్, దూల్మిట్ట, గ్రామాల్లో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక సీట్లు రావడంతో పాటు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవడం ఖాయమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోల సాయిలు, మాజీ సర్పంచ్ చంద్రయ్య, నాయకులు జిల్లా శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి, భూపతి, కనకరాజు, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ-నంగునూరు



మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడిన్ని అత్యధిక మెజారిటీతో గెలుపించాలని ముదిరాజ్ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం నంగునూరు మండలం పాలమాకుల, పిట్టల గుడిసెలు, బద్దిపడిగ, దర్గపల్లి గ్రామాల్లో ముదిరాజ్ సంఘం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి ఓటు వేయాలని ఈ సందర్భంగా ప్రజలను అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు ఆరు గ్యారంటీలకు లొంగకుండా కారు గుర్తును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు సంఘం నాయకులు గట్టు శ్రీనివాస్, అడ్వకేట్ పోతిరెడ్డి పరుశురాములు, నాయకులు రాజేందర్, పిల్లి రవి, కొండిల్ల రాజు, ఆయా గ్రామాల అధ్యక్షులు, పాలక వర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మనోహరాబాద్



తూప్రాన్ మున్సిపాలిటీ రవీంద్రనాథ్ ఠాగూర్ యువసేన ఆధ్వర్యంలో తూప్రాన్ లో విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్ ఠాగూర్ యువసేన అధ్యక్షులు చిన్న లింగ్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ రవీంద్రనాథ్ ఠాగూర్ భారతదేశానికి "జాతీయ గీతాన్ని" (జనగణమన) అందించిన కవి అని అన్నారు. రచయితగా, సంగీత వేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా, గొప్ప మానవత్వవేత్తగా, రవీంద్రనాథ్ ఠాగూర్ చరిత్రలో నిలిచిపోయారని, మాతభూమి, మానవ సంబంధాల పట్ల అచంచలమైన నమ్మకం, దేశభక్తి, ప్రేమాభిమానాలు కలిగి ఉన్న గొప్ప వ్యక్తి విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బండ నాగరాజు యాదవ్, రాథోడ్ బైకడీ అంజి, జైపాల్ నాయక్, జక్కాపురం శ్రీకాంత్, సతీష్ సింగ్, కటికె నాగరాజ్, బిక్షపతి, వడియరం వెంకటేష్, లక్ష్మణ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప సభను విజయవంతం చేయండి



నవతెలంగాణ-బెజ్జంకి

నేడు వేములవాడలో నిర్వహించనున్న విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు సాన వేణు మంగళవారం ఆపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కు మద్దతుగా నిర్వహిస్తున్న విజయ సంకల్ప సభకు ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని పెద్ద ఎత్తున బీజేపీ శ్రేణులు హజరై విజయవంతం చేయాలని వేణు విజ్ఞప్తి చేశారు

బీజేపీ అభ్యర్థి రఘునందన్‌ను గెలిపించండి

నవతెలంగాణ-దుబ్బాక



అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల్ని అసెంబ్లీలో ప్రస్తావిం చినట్టే.. రేపు పార్లమెంట్‌లోనూ ప్రజా సమస్యలపై మాట్లాడగల సత్తా ఉన్న ప్రశ్నించే గొంతుక రఘునందన్ రావును ఎంపీగా గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి అంబటి బాలేష్ గౌడ్ కోరారు. బీజేపీ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు కిష్టమ్మగారి సుభాష్ రెడ్డితో కలిసి మంగళవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 15,17,18 వార్డుల్లో బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావుకు మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ ప్రచారంలో పలువురు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులు అధైర్య పడొద్దు

నవతెలంగాణ-కొమురవెల్లి



వర్షాలు వస్తే రైతులు అధైర్య పడొద్దని సెంటర్లలో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా చర్యలు చేపడతామని రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ దేవేంద్ర సింగ్ చౌహన్ రైతులకు ధైర్యం చెప్పారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వడ్ల కుప్పలను పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని త్వరితగతిన కొనుగోళ్లు జరపాలని అధికారులను ఆదేశించారు. ఒకవేళ అకాల వర్షాలకు ధాన్యం తడిస్తే వెంటనే బాయిల్డ్ మిల్లులకు పంపించాలని అందుకు జిల్లా అధికారులు రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలన్నారు. కొనుగోలు జరిగిన వెంటనే ట్యాబ్ ఎంట్రీ చేసి మూడు రోజుల్లో రైతుల అకౌంట్లో ధాన్యం డబ్బులు పడేలా చూడాలని, సమస్య ఉంటే జిల్లా అధికారులను సంప్రదించాలన్నారు. కొనుగోలు కేంద్రానికి స్థలం లేక, ప్రైవేట్ స్థల యజమానికి క్వింటాలుకు రూ.2 కిరాయి రైతులమే చెల్లిస్తున్నామని, 41 కిలో దాన్యం తూకం వేస్తున్నారని రైతులు కమిషనర్ దృష్టికి తేవడంతో తక్షణం రైతుల వద్ద కిరాయి డబ్బులు వసూలు చెయ్యొద్దని వచ్చే వర్షాకాలం సీజన్ నాటికి ప్రభుత్వ భూమిలో సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, కాళీ బస్తా బరువుకు సమానంగా 40 కిలోలకే తూకం వేయాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, డి ఆర్ డి ఓ జయదేవ్ ఆర్య, డీ ఎస్ ఓ తనుజ, సివిల్ సప్లై డిఎం హరీష్, డిపిఎం కరుణాకర్, ఇంచార్జ్ ఏపిఎం శ్రీనివాస్ రెడ్డి, ఐకెపి సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడీని గద్దెదించాలి..

నవతెలంగాణ - మెదక్



గత పదేళ్ల అభివద్దిని విస్మరించి ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతున్న మోడీని ఎన్నికల్లో గద్దెదించాలని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హన్మకొండ దయాసాగర్ పిలుపునిచ్చారు. మంగళవారం మెదక్ పట్టణంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం నుండి పన్నుల రూపంలో రూ. 12 లక్షల కోట్లు వసూలు చేసి తెలంగాణా రాష్ట్ర అభివద్ధికి నిధులు ఖర్చు చేయలేదన్నారు. కార్పొరేట్ల అప్పులను రద్దు చేయడం ద్వారా 16 లక్షల కోట్లను ఆదాని అంబానీ లాంటి బడా కంపెనీలకు దోచిపెట్టారని బీజేపీ ప్రభుత్వం పై మండిపడ్డారు. అత్యుత్తమమైన భారత రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లను ఎత్తేసేందుకు కుట్ర చేస్తున్న మోడీని ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారతదేశంలో మతాల మధ్య చిచ్చు పెడుతూ ప్రజాస్వామ్యానికి ప్రమాదకంగా మారి దేవుళ్ల పేరుతో ఓట్లను అడగడం సిగ్గుచేటన్నారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను ఇస్తానని చెప్పి ఇచ్చిన హామీని విస్మరించారని తెలిపారు. బడా బాబులు దోచుకొని ప్రపంచ బ్యాంకుల్లో దాచుకున్న నల్లధనాన్ని స్వాధీనం చేసుకొని పేదలకు పంచుతానని చెప్పిన మోడీ హామీని మరిచారన్నారు. బీసీ జనగణన ఇప్పటి వరకు చేపట్టలేదన్నారు. ప్రజలు ప్రజావ్యతిరేక మోడీ విధానాలను గమనించి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండానే..

నవతెలంగాణ-తొగుట



పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్‌లో ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఉపాధి హామీ పనుల వద్ద ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు మనం రుణం తీర్చుకునే అవకాశం వచ్చిందన్నారు. పేదల పక్షాన నిలబడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, బీసీ బిడ్డ నీలం మధు ముదిరాజ్‌కి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మెదక్‌లో ఎన్నో ఏండ్ల నుండి బీసీలకు అవకాశం రాలేదని తెలిపారు. బీసీలను గుర్తించిన కాంగ్రెస్ పార్టీకి మనం రుణపడి ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో తొగుట మాజీ సర్పంచ్ పాగాల కొండల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు కనకయ్య జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జిడిపల్లి స్వామి, గ్రామ ఉపాధ్యకుడు కిషన్, సోషల్ మీడియా అధ్యక్షులు నరేష్, సీనియర్ నాయకులు బాను, మహేందర్, నరేష్, కుమార్, స్వామి పాల్గొన్నారు.

18వ వార్డులో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలోని 18వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం మంగళవారం మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ.. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లో ఏ ఇంటికి వెళ్లిన కారు గుర్తుకు ఓటు వేసి వెంకట్రామిరెడ్డికే మా మద్దతు అని హామీ ఇస్తున్నారని తెలిపారు. కేసీఆర్ వల్లనే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని, బీజేపీ, కాంగ్రెస్‌ల మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి స్వంత నిధులతో సేవ చేస్తానంటూ మన ముందుకు వస్తున్నారని, ఆయనకు మద్దతుగా నిలిచి ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైస్ చైర్మెన్ జక్కి ఉద్దీన్, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ సంతోష్, కో ఆప్షన్ షరీఫా ఉమర్, 18వ వార్డు అధ్యక్షులు గొంగళ్ళ శ్రీనివాస్, హౌసింగ్ బోర్డు అధ్యక్షులు జయరాం రెడ్డి, నాయకులు భాస్కర్, దాసు, విష్ణు, ప్రవీణ్, ప్రమోద్, బిక్షపతి, సంపత్, దయానంద్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి కళ్యాణం

నవతెలంగాణ-వర్గల్



ప్రసిద్ధ వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత సముదాయంలో శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ప్రతిష్ఠ గావించుకుని 40 రోజులు పూర్తయిన సందర్భంగా మండలాభిషేక కార్యక్రమం వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపక చైర్మెన్, బ్రహ్మశ్రీ, యాయవరం చంద్రశేఖర శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వేద పండితులు మంగళవారం తెల్లవారుజామున చంద్రమౌళీశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అనంతరం రుద్ర హెూమం, చంద్రమౌళీశ్వర స్వామి కళ్యాణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులతో ఆలయ సముదాయం ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకోగా, స్వామివారి నామస్మరణతో మార్మోగింది. భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలతో పాటు మహా ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు వెంకటకృష్ణ, రాజశేఖర్ శర్మ, మల్లారెడ్డి, గంగిశెట్టి సుధాకర్, వెంకట్రాంరెడ్డి, నూక బిక్షపతి గుప్త, శ్రీరాం రంగయ్య, నాగిరెడ్డి పాల్గొన్నారు.

వెంకట్రామిరెడ్డి గెలుపే లక్ష్యం

నవతెలంగాణ-తొగుట



వెంకట్రామిరెడ్డి గెలుపే లక్షంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని రాంపూర్ గ్రామంలో మెదక్ ఎంపీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఎంపీగా వెంకట్రామిరెడ్డి గెలుపొందిన తరువాత యువత కోసం ప్రత్యేక ట్రస్టు ఏర్పాటు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో రాంపూర్ గ్రామాధ్యక్షులు జంగిటి బిక్షపతి, యూత్ అధ్యక్షులు శేరుపల్లి స్వామి, వెంకటేష్, సోషల్ మీడియా అధ్యక్షుడు అంకుశం, నాగరాజు, శ్రీకాంత్, భాస్కర్, రాజు, మల్లేశం, లచ్చయ్య, కనకరాజు, నర్సింలు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయం

నవతెలంగాణ-మర్కుక్



రాబోయే ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు భారీ మోజారిటితో విజయం సాధిస్తారని ఆ పార్టీ సీనియర్ నాయకులు చెక్కల కరుణాకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాములపర్తిలో నిర్వహించిన ఎన్నికల సభలో అయన మాట్లాడారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని, మాయ మాటలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. బీజేపీకి క్యాడర్ లేదని, ఈ ఎంపీ ఎన్నికల్లో మెదక్ ఎంపీగా పోటీ చేస్తున్న ఎమ్మెల్సీ వెంకట్రామి రెడ్డికి అఖండ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

50 వేల మెజార్టీని ఇవ్వండి...అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తాం

నవతెలంగాణ-దుబ్బాక



ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కు 50 వేల మెజార్టీని ఇవ్వండి..దుబ్బాకను అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తామని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు.దుబ్బాక రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మంగళవారం దుబ్బాక మండల పరిధిలోని హబ్సీపూర్ అంబేద్కర్ విగ్రహ కూడలి నుండి పురపాలిక కేంద్రంలోని బస్టాండ్ వరకు కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు.రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకుంటాడు.. ఇందులో ఎలాంటి సందేహం లేదని స్పష్టం చేశారు.ఆగస్టు 15 లోగా ఏకాకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు.మాజీ మంత్రి ముత్యంరెడ్డి హయాంలో దుబ్బాక అభివృద్ధి జరిగినట్లే, ఈ 5 ఏళ్ల దుబ్బాక అభివృద్ధి జరిగేది ఇక్కడి ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తో మాత్రమేనని స్పష్టం చేశారు. గత సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని మొత్తం ఉడ్చేశాడని ధ్వజమెత్తారు.ఖాళీ ఖజానాను ఇచ్చి తమాషా చూస్తున్నాడని మండిపడ్డారు.10 ఏళ్లుగా ఎంపీగా ఉన్న కొత్త ప్రభాకర్ రెడ్డి ఏనాడైనా ఇక్కడి బీడీ కార్మికుల్ని పట్టించుకున్నాడా అని ప్రశ్నించారు.బీడీ కార్మికుల ఈ దుస్థితికి కారణం బీజేపీ సర్కారేనని విమర్శించారు. కాంగ్రెస్ ది గరీబ్ పార్టీ.. బీఆర్ఎస్,బీజేపీ లు పైసల పార్టీలు..డబ్బులు పంచి గెలవాలని చూస్తున్నారని మండిపడ్డారు.3 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న రఘునందన్ రావు దుబ్బాకకు చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు.దేవుళ్ళని బీజేపీ వాళ్లు తప్పా మరెవరూ మొక్కట్లేదా అని ప్రశ్నించారు.కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సెంట్రల్ ఫండ్ కింద దుబ్బాకకు ఏమైనా నిధులు మంజూరు చేశాడా అని నిలదీశారు.అధికారమున్నా లేకున్నా దమ్మున్న పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని,10 ఏళ్ల మనమే అధికారంలో ఉంటామని కార్యకర్తలు ఎవరు అధైర్య పడద్దని అండగా ఉంటామని అభయమిచ్చారు.

చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. దుంపలపల్లి, చెల్లాపూర్, మల్లాయిపల్లి, చెల్లాపూర్ లను మున్సిపల్ నుంచి విముక్తి కల్పిస్తామని కాంగ్రెస్ కు మెజార్టీని అందించండని విజ్ఞప్తి చేశారు.నీలం మధును గెలిపించండి..పేదింటినుడి వచ్చిన వాడు అందరి కష్టాల్లో అండగా ఉంటాడని స్పష్టం చేశారు. మాజీ ఎమ్మెల్యే రైలు,ఎ డ్ల నాగలి,నిరుద్యోగ భృతి ఇచ్చిండా.. మాయ మాటలు చెప్పే దొంగ వకీలు రఘునందన్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్, కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్రీనివాస్,నర్మెట ఏసురెడ్డి, కొంగర రవి,కడ్తూరి నరేందర్ రెడ్డి,వెంకటస్వామి గౌడ్, శ్రీరామ్ నరేందర్,మట్ట కిషన్ రెడ్డి,గజాభీంకర్ బాలరాజు, మామిడి మోహన్ రెడ్డి, శ్రీనివాస్,మచ్చ శ్రీనివాస్, గడీల జనార్దన్ రెడ్డి,కరాటే శ్రీకాంత్, సాయితేజా గౌడ్,పలువురు పాల్గొన్నారు.

'భువనగిరి' సమగ్రాభివృద్ధికి సీపీఐ(ఎం)ను గెలిపించండి

నవతెలంగాణ-కొమురవెల్లి



భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు అడివయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మర్రి ముచ్చాల , ఐనపూర్, తపస్ పల్లి, గురువన్నపేట గ్రామాల్లో సిపిఎం అభ్యర్థి గెలుపు కోసం విస్తృతంగా మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ప్రజల సమస్యలపై పోరాడిన చరిత్ర సిపిఎం కు ఉందని, ఏనాడు ప్రజల సమస్యలపై పనిచేయని నాయకులను ఓడించాలన్నారు. బీజేపీ పాలనలో దేశం అదోగతిపాలయిందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అమ్మివేసి పెట్టుబడి దారులకు ఊడిగం చేస్తున్న బీజేపీకి ప్రజలు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు.రిజర్వేషన్లు ఎత్తివేస్తామని ప్రకటిస్తున్న బీజేపీ ని ఓడించడం మనందరి కర్తవ్యం అన్నారు.మతం పేరుతో ఓట్లు పొందాలని బీజేపీ చూస్తుందని తెలిపారు. సాబ్ కా సాత్... సాబ్ కా వికాస్ అని ప్రచారం చేసిన నరేంద్ర మోడీ పేద ప్రజల వికాసం కోసం పని చేయడం లేదని, ఆధాని, అంబాని ల వికాసం కోసం పని చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో ఎందుకు అమలు చేయడం లేదన్నారు. హామీల అమలుకు ఆగష్టు 15 గడువు విధించడం అనేక అనుమానాలకు తవిస్తుందన్నారు.మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ కి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తడూరి రవీందర్, బద్దిపడగ కృష్ణరెడ్డి, అత్తిని శారద, మండల కమిటీ సభ్యులు తెలు ఇస్తారి, తడకపెల్లి శ్రీనివాస్, బాలరాజు, కనకయ్య కంకణాల కిష్టయ్య, రాజు, రామకృష్ణ, కర్రోళ్ల ఎల్లయ్య ,ఎల్లారెడ్డి, చంద్రారెడ్డి, శిఖ బాలయ్య, వెంకటరెడ్డి, రాములు తదితరులు పాల్గొన్నారు.

నీలం మధును అత్యధిక మెజార్టీతో గెలిపించండి



నవతెలంగాణ-కొల్చారం

బీసీ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ అన్నారు. మంగళవారం ఆయన మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలతోకలిసి చిన్నఘణపూర్, సదాశివ నగరం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్ళి హస్తం గుర్తుకు ఓటేసి నీలం మధును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక వర్గానికి చెందిన బిసి నాయకుడు ఎంపీగా నిలబడడం పట్ల బీసీ వర్గాల్లో చైతన్యం పెరిగిందని తెలిపారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం పై విశ్వసనీయత ఉందని తెలిపారు. గతంలో సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు అంచలంచలుగా అమలు పర్చారో అదే తరహాలో కేంద్రంలో అధికారంలోకి వస్తే పాంచ్ న్యాయ పచ్చీస్ గ్యారెంటీ కార్డును ఉపాధి హామీలో పనిచేస్తున్న కూలీలకు కనీస వేతనంగా రోజువారీగా రూ.400 ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం ను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ఆగస్టు నెలలో రూ.2లక్షల రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, మధుసూదన్ రెడ్డి, చిన్నగణపురం గ్రామ పిఏసిఎస్ చైర్మన్ నాగయ్య, గజబోయిన అశోక్, మెదక్ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందాపురం సావిత్రి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రంగంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు గొండ కష్ణ, బీసీ సెల్ మండల కార్యదర్శి వెంకట గౌడ్, వంజరి రాజు, నాగం రమేష్, సత్యనారాయణ, అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన పోస్టల్ బ్యాలెట్ విధానం పట్ల టీఎస్ యూటీఎఫ్ హర్షం

నవతెలంగాణ-గజ్వేల్



రాష్ట్రంలో త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో విధులు నిర్వహించబోతున్న ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ నాయకులు సత్యనారాయణ విలేకరులతో మాట్లాడుతూ.. ఇంతకు ముందు పాత విధానంలో గజిటెడ్ సంతకం స్వయంగా చేయించడం వల్ల ఇబ్బందులకు గురైనట్టు చెప్పారు. ప్రస్తుతం నిబంధనలు మార్చి నూతన విధానంలో ఉద్యోగి పని చేస్తున్న ప్రాంతంలోనే ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడంతో పాటు గెజిటెడ్ ఆఫీసర్ సంతకం సెంటర్‌లోనే ఏర్పాటు చేయడం వల్ల చాలా సౌకర్యంగా ఉందన్నారు. ఎన్నికలకు నాలుగు రోజులు ముందుగా మే 4 నుంచి మే 8 వరకు తమ ఓటును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవడం మంచి నిర్ణయమని తెలిపారు. ఎన్నికల విధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోస్టల్ బ్యాలెట్‌ను సులభతరం చేసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ వికాస్ రాజ్‌కి కృతజ్ఞతలు తెలిపారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన బందెల్లి బంధయ్య మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన జయశంకర్ ఫౌండేషన్ అధ్యక్షులు జింకల పర్వతాలు యాదవ్ మృతునికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు రూ.2 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో నరేష్, రాజబాబు, బాబు, వినోద్, రఘు, అశోక్, హరికృష్ణ పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం విస్తృత ప్రచారం

నవతెలంగాణ-చేర్యాల

భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం మాజీ జెడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు ఆధ్వర్యంలో చేర్యాల మున్సిపాలిటీలోని బురాన్ మియా తోట, తూర్పు గుంటూరు పల్లి, సుందరయ్య నగర్ కాలనీల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ కాట మల్లేశం, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర మైస గల్ల గణేష్, తుమ్మ శ్రీనివాస్, తుమ్మ కుమార్, కోరె శ్రీశైలం, భూమిగారి జనార్ధన్, ఎర్రోళ్ల రమేష్, నరిగే దుర్గాప్రసాద్, నరేష్, నరేష్, అవుల నాగరాజు పాల్గొన్నారు.